# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి ఆలయంలో గీతా పారాయణం..ఆంజనేయ స్వామికి తమలా పాత్ర సింధూర పూజా నిర్వహణ


ఏలూరు | సంపుటి:01 | సంచిక:81 | ఆదివారం | మార్చి 16, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru , Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana








మంత్రి లోకేష్ తణుకులోని ఇతర ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బందితో కలిసి చెత్త శుభ్రతా కార్యక్రమంలో భాగం పంచుకున్నారు.



2

# స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం

-గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు, పరదాలు కట్టుకుని తిరిగారు

-సుస్థిరమైన ప్రభుత్వంతోనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుంది

-కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తాం

-తణుకులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు

-ఎన్టీఆర్ పార్కులో మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేసిన ముఖ్యమంత్రి

## ఒక భాషను బలవంతంగా రుద్దడం, వ్యతిరేకించడం రెండూ సరికాదు



-నేను ఎప్పుడూ హిందీని వ్యతిరేకించలేదు

- హిందీని తప్పనిసరి చేయడాన్ని మాత్రమే వ్యతిరేకించాను

**-ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఒక భాషను బలవంతంగా రుద్దడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరికాదని జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. భారతదేశ జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో ఈ రెండు అంశాలు దోహదపడవని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. తాను ఎప్పుడూ హిందీని ఒక భాషగా వ్యతిరేకించలేదని తెలిపారు. దానిని తప్పనిసరి చేయడాన్ని మాత్రమే వ్యతిరేకించినట్లు పవన్ గుర్తు చేశారు. ఎన్ఈపీ-2020 స్వయంగా హిందీని అమలు చేయలేదని పవన్ కల్యాణ్ వివరించారు. హిందీ భాష అమలు విషయంలో తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. ఎన్ఈపీ-2020 ప్రకారం విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏవైనా రెండు భారతీయ భాషలు (మాతృ భాషతో పాటుగా) నేర్చుకునే వెసులుబాటు ఉంటుందని చెప్పారు. హిందీ వద్దనుకుంటే వారి మాతృ భాషతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ ఇలా ఏదైనా ఇతర భారతీయ భాషను ఎంచుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఎంపిక చేసుకునే సాధికారత కల్పించడం ద్వారా జాతీయ ఐక్యతను ప్రోత్సహించడం, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడటం కోసం బహుభాషా విధానాన్ని రూపొందించారని పవన్ కల్యాణ్ తెలిపారు. దీన్ని రాజకీయ అజెండా కోసం తప్పుగా అర్థం చేసుకోవద్దన్నారు. బహు భాషా విధానంపై తాను వైఖరిని మార్చుకున్నట్లు చెప్పడం పూర్తిగా అవగాహనా రాహిత్యమే అవుతుందని వ్యాఖ్యానించారు. ప్రతి భారతీయుడికి భాషా స్వేచ్ఛ, విద్యను ఎంపిక చేసుకొనే స్వేచ్ఛ ఉండాలన్న విషయంలో జనసేన పార్టీ కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.



## కూటమి` కంటే బ్రిటిష్ పాలనే నయం


**-మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి**

**-అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ చెట్ల పరిశీలన**

ప్రజాభూమిప్రతినిధి,నెల్లూరు జిల్లా:

కూటమి ప్రభుత్వం అరాచక, దోపిడి పాలన కంటే బ్రిటిష్ పాలనే నయమని నెల్లూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. వరికుంటపాడు మండలం కనియంపాడు అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ చెట్ల అక్రమ నరికివేత ప్రాంతాన్ని కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మేరీగా మురళి తదితరులు పరిశీలించారు. అనంతరం చెట్లు నరికిన దొంగలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్తులతో పాటు ప్రైవేట్ ఆస్తులకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ అక్రమార్కులపై చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు.

## జర్నలిస్టుల ముసుగులో అసాంఘిక భాష వాడితే ఊరుకునేది లేదు




**సీఎం రేవంత్ రెడ్డి ఫైర్**

ప్రజాభూమిప్రతినిధి, హైదరాబాద్:-

సోషల్ మీడియాలో తన కుటుంబ సభ్యుల పట్ల దారుణమైన రీతిలో పోస్టులు పెడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ధ్వజమెత్తారు. పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడించి విమర్శిస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డా రు. జర్నలిస్టుల ముసుగులో అసాంఘిక భాష వాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆడబిడ్డల గురించి అసభ్యంగా పోస్టులు పెట్టేవాళ్లు జర్న లిస్టులా? అని ప్రశ్నించారు. హద్దులు దాటి నోరు జారితే ఫలితం మరోలా ఉంటుందని స్పష్టం చేశా రు. జర్నలిస్టులకు విధి విధానాలు నిర్ణయిస్తామని అన్నారు. "ఐ అండ్ పీఆర్ లేదా డీఏవీపీ ఆమో దించిన పత్రికలు, ప్రసార సాధనాల వాళ్లు ఇచ్చిన ఐడీ కార్డులు ఉన్నవాళ్లు జర్నలిస్టులా, లేక,


మిగతా 2లో


# టీడీపీ కోసం పుట్టిన పార్టీ జనసేన



**-రెండు పార్టీల మద్దతుతో పవన్‌కు 21 సీట్లు వచ్చాయి**

**-పవన్ ఎప్పుడు ఏ వేషం వేస్తారో జనానికి అర్థం కావటం లేదు**

**-మీడియా సమావేశంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాపు సామాజికవర్గం చంద్రబాబును విశ్వసించడం లేదని, అందుకే పవన్‌తో పార్టీ పెట్టించారన్నారు. టీడీపీ, జనసేన రెండింటి మద్దతుతో 21 సీట్లు గెలుచుకున్న జనసేన అధినేత పవన్..వాపును చూసి బలుపు అనుకుంటున్నారని విమర్శించారు.

జనసేన ఆవిర్భావ సభలో పవన్ ప్రసంగంపై అంబటి రాంబాబు స్పందించారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

**అయోమయంగా జయకేతనం సభ**

శాసనసభలోకి పవన్ కళ్యాణ్ మొదటిసారి ప్రవేశించిన తర్వాత ఈ సభ నిర్వహించారు. ప్రజలంతా మీడియా హడావుడి చూసి ఆయన ఏం చెబుతారోనని చాలా ఆసక్తిగా ఎదురు చూస్తే, ఆయన ఏం చెప్పదలుచుకున్నారో ఆయనకైనా అర్థమైందా అనే అనుమానం కలిగేలా మాట్లాడాడు. 40 ఏళ్ల టీడీపీ పడిపోతుంటే నిలబెట్టామని మాత్రం ఆయన నిజం చెప్పారు. టీడీపీ పడిపోకుండా నిలబెట్టడానికి ఏర్పాటు చేసిన పార్టీ జనసేన అని మేం మొదట్నుంచి చెబుతూనే ఉన్నాం. కాపు సమాజం మీద అనేక దుశ్చర్యలకు పాల్పడిన చంద్రబాబు, కాపులను నేరుగా చేతుల్లోకి తీసుకోలేక టీడీపీ బీ టీమ్‌గా పనిచేయడానికి పవన్ కళ్యాణ్ సారథ్యంలో జనసేన ఏర్పాటు చేయించారు.

కాపుల ఓట్లను తనవైపు తిప్పుకునే ప్రక్రియలో భాగంగానే ఈ పార్టీ ఏర్పాటు చేయబడిందని మొదటి రోజు నుంచి చెబుతూ వస్తున్నాం. చంద్రబాబుకి ఏ ఆపద వచ్చినా కాపు కాయడానికి పవన్ కళ్యాణ్ ముందుకొస్తాడు. కాబట్టే జనసేన పార్టీ మెయింటినెన్స్ బాధ్యతలన్నీ కూడా చంద్రబాబే చూస్తారు. ఒకసారి తెలుగుదేశం పార్టీకి సపోర్టు చేయడం, ఇంకో ఎన్నికల్లో వ్యతిరేక ఓట్లు చీల్చేలా ఇతర పార్టీలతో కలిసిపోటీ చేయడం..


మిగతా 2లో

ప్రజాభూమి

## గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు రాజీనామా

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు

గుంటూరు నగర కార్పొరేషన్ మేయర్ కావటి మనోహర్ నాయుడు రాజీనామా చేశారు. 2021లో వైఎస్సార్సీపీ నుంచి మేయర్ పదవికి ఎన్నికైన కావటి మనోహర్ నాయుడు, మరో ఏడాది పదవీ కాలం ఉండగానే మేయర్ పదవికి రాజీనామా చేశారు. గత కొంతకాలంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ మనోహర్ మధ్య వివాదం నెలకొంది.మరోవైపు ఫిబ్రవరిలో జరిగిన గుంటూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఆరు స్థానాల్లో టీడీపీ, జనసేన కార్పొరేటర్లు విజయం సాధించారు. వైఎస్సార్సీపీ నుంచి కార్పొరేటర్లు కూటమి పార్టీల్లో చేరటంతో ఆ పార్టీ అభ్యర్థులకు పరాజయం తప్పలేదు. దీంతో ఈ నెల 17న స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో మేయర్ కావటి మనోహర్ నాయుడు మీద అవిశ్వాసం తీర్మానం పెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే మరో ఏడాది పదవీ కాలం ఉండగానే కావటి రాజీనామా చేశారు.

# స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ప్రజాభూమిప్రతినిధి,తణుకు

స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మంది రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రూ. 10 లక్షల కోట్ల అప్పుభారం ప్రజలపై మోపారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం :1978, మార్చి 15వ తేదీ ... 45 ఏళ్ల క్రితం ఇదే రోజు నేను మొదటి సారి అసెంబ్లీలో అడుగుపెట్టాను. ఈ రాష్ట్రంలో ఎవరికీ దక్కని అసాధారణ గౌరవం నాకు దక్కింది. తెలుగు ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం. పాలనలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ, బీజేపీ, జనసేన కలయికను ప్రజలు ఆశీర్వదించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టింది. స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం. గత పాలకులు ఏనాడైనా ప్రజల్లో తిరిగారా ? పరదాలు కట్టుకుని తిరిగారు. గాల్లో వస్తుంటే నేలపై చెట్లు నరికించారు. ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి రూ. 10 కోట్ల అప్పులు ప్రజలపై మోపారు. అసలు , వడ్డీ కడుతున్నాం. గత పాలకులు చెత్తపైనా పన్ను వేశారు. మీ పట్టాదారు పుస్తకాలపై వారి బొమ్మలు వేశారు. రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షల భూములు కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రైవేటు భూములు 22 ఏ కింద పెట్టేశారు. తప్పులు చేసి కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తున్నారు. స్థిరమైన ప్రభుత్వంతోనే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్ని రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ.4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం. మే నెల నుంచి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికి తల్లికి వందనం అందిస్తున్నాం. ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం. రైతు భరోసా కింద రూ. 20 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం. గత ఐదేళ్లలో ఎక్కడ చూసినా గుంతలే. నూటికి 85 శాతం రోడ్లలో గుంతలు లేకుండా చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే. గతంలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా నేను చేసిన పనుల వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గత ఐదేళ్లూ అభివృద్ధి అన్న మాట లేకపోవడంతో దక్షిణ భారతదేశంలో తక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఏపీ నిలిచింది. స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలి గత పాలకుడు ఐదేళ్లలో కనీసం మట్టి కూడా తీయలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమం చేయాలి. తణుకులో కూరగాయల




మార్కెట్ చూశాను. మిగిలిన కూరగాయలు అక్కడే ఉంచడంతో కుళ్లి పోయి పరిసరాలు కలుషితం అవుతున్నాయి. వేస్ట్ టూ ఎనర్జీ కింద కంపోస్ట్ తయారు చేసే టెక్నాలజీ వచ్చింది. రోజుకు ఒక టన్ను చెత్త వేస్తే కంపోస్టు తయారవుతుంది. నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. సమాజం కోసం పనిచేయండి. మన ఆరోగ్యం కాపాడే మున్సిపల్ కార్మికులను నా పక్కన కూర్చోబెట్టుకున్నాను. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మన్సిపల్ కార్మికులను ఆదుకునే బాధ్యత మేము తీసుకుంటాము. ఇంట్లో చెత్త బయట వేసి పరిసరాలు కలుషితం చేయొద్దు. పొడి చెత్త, తడి చెత్త రెంటినీ వేరు చేస్తే ఎంతో ఉపయోగపడతాయి. గుర్రపు డెక్క నుంచి కూడా బ్యాగులు, ఎరువులు తయారు చేసే పరిస్థితికి వచ్చాం. బ్యాగులు కూడా తయారుచేస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కార్యక్రమంపై ప్రజల్లో మరింత చైతన్యం కలిగించేందుకు ముందుకొచ్చిన వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్లాస్టిక్ పెను భూతం. ప్రకృతిని నాశనం చేస్తోంది. ప్లాస్టిక్ తినడంతో శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్లు వస్తున్నాయి. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టింది. కానీ వారు పండించే పంటకు రసాయన ఎరువులు కొట్టడంతో అవి తింటున్న ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. నేడు ప్రతి రోజూ పంజాబ్ నుంచి ఢిల్లీకి క్యాన్సర్ రోగులతో ఒక ట్రైన్ వస్తోందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మా అత్తగారు క్యాన్సర్ తో చనిపోయారు. ఆవిడ పేరుతో బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిని నెలకొల్పి వైద్య సేవలు అందిస్తున్నాము. క్యాన్సర్ నివారణపై ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుణ్ణి సలహాదారుగా నియమించాం. అక్టోబర్ 2 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తామల్లీ 95 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రమంతటా ఆకస్మిక తనిఖీలు చేస్తాను. మీ ఊరికి వచ్చే విషయం కేవలం రెండు, మూడు గంటల ముందే తెలుస్తుంది. ఎమ్మెల్యేలు పరుగెత్తాల్సి వస్తుంది. సమైక్యాంధ్రలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం దేశంలోనే మొదటిసారిగా నేను ప్రారంభించాను. . ప్రధాని మోదీ ఆదేశాల ప్రకారం స్వచ్ఛ భారత్ నివేదిక ఇచ్చాను. నా ఆశయం ఒకటే స్వచ్ఛమైన ఏపీ తయారు చేయాలి. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర మా లక్ష్యం. విశాఖ ,గుంటూరులో 30 మెగావాట్ల రెండు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు నెల్లూరు, రాజమండ్రిలో రూ.700 కోట్లతో 22 మెగావాట్ల విద్యుత్ తయారుచేసే ప్లాంట్లు పెడుతున్నాం. రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త రోడ్లపై ఉంది. అందులో 51 లక్షల చెత్త తొలగింపు పూర్తయింది. అక్టోబర్ 2 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేసేందుకు మంత్రి నారాయణ పనిచేస్తున్నారు. 2027 నాటికి 100 శాతం మురుగునీటిని శుద్ధి చేసి వ్యవసాయానికి వాడుతాం. ఒకప్పుడు మరుగుదొడ్లు ఉండేవి కాదు. మహిళల ఆత్మ గౌరవం పేరుతో కొత్తవి నిర్మించాం. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4 లక్షల 60 వేల మరుగుదొడ్లు మంజూరు చేశాం. అందులో 72 వేల మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారం భమయ్యాయి. పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్స్ లో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మిస్తాం.ఇండికేటర్స్ ఆధా రంగా జిల్లాలకు ర్యాంకులు స్వచ్ఛాంధ్ర కార్యక్ర మంలో భాగంగా ప్రతి విభాగానికి పెర్మామెన్స్ ఇండికేటర్ ర్యాంకింగ్స్ తయారుచేశాం. మున్సిపల్ శాఖకు 20 పాయింట్లు , పంచాయతీ రాజ్ కు 28 పాయింట్లు, ఎడ్యుకేషన్ కు 14 పాయింట్లు, టూరి జంకు 11 పాయింట్లు, ఇండస్ట్రీస్కు 13 పాయిం ట్లు, హాస్టల్స్ కు 11 పాయింట్లు , ఎండోమెంట్ కు 11 పాయింట్లు , ఆస్పత్రులకు 9 పాయింట్లు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కు 5 పాయింట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లకు 7 పాయింట్లు, మార్కెట్స్ కు 9 పాయింట్లు, హైవేస్ కు 3 పాయింట్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు 7 పాయింట్లు చొప్పున ఇచ్చాం. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో జిల్లాల ప్రోగ్రెస్ గమనిస్తే.... ఎన్టీఆర్ జిల్లా 134 పాయింట్లు, అనాకపల్లి జిల్లా 131 పాయింట్లు , తిరుపతి 128 పాయింట్లు, విశాఖ 127 పాయింట్లు, అనంతపురం 123 పాయింట్లు, కాకినాడ 121 పాయింట్లు, గుంటూరు 119 పాయింట్లు, ఈస్ట్ గోదావరి 118 పాయింట్లు, పల్నాడు 117 పాయింట్లు, అన్నమయ్య 115 పాయింట్లు, అంబేద్కర్ కోనసీమ 115 పాయింట్లు, శ్రీకాకుళం 113 పాయింట్లు, వైఎస్సా ఆర్ 113 పాయింట్లు, బాపట్ల 111 పాయిం ట్లు, ఏలూరు 108 పాయింట్లు, కర్నూలు 104 పాయింట్లు, నంద్యాల 102 పాయింట్లు, సత్యసాయి 102 పాయింట్లు, పార్వతీపురం 100 పాయింట్లు, పొట్టి శ్రీరాములు 100 పాయింట్లు, విజయనగరం 100 పాయింట్లు, కృష్ణా 99 పాయింట్లు, ప్రకాశం 99 పాయింట్లు, వెస్ట్ గోదావరి 97 పాయింట్లు , చిత్తూరు 91 పాయింట్లు, అల్లూరు సీతారామరాజు 68 పాయిం ట్లు వచ్చాయి. ఐవీఆర్ ఎస్ ద్వారా అందరి పనితనాన్ని ఎప్పటికప్పుడు . జపాన్ వంటి దేశాల్లో రోడ్డుపై చెత్త వేయరు. మనకూ అలాంటి అలవాట్లు రావాలి. మున్సిపల్ శాఖలో వివిధ పనుల నిమిత్తం.. .పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా రూ. 150 కోట్లు గ్రాంట్ గా అందబోతున్నాయి. తణుకులో పలు అభివృద్ధి కార్యక్రమాలుతణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ డైనమిక్ లీడర్. తణుకులో పలు అభివృద్ధి పనులకు నిధులు కావాలని అడిగారు. తప్పకుండా మంజూరు చేస్తాం. ఇక తణుకు అనగానే ప్రముఖ పారిశ్రామికవేత్త ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ గారిని మనం గుర్తుచేసుకోవాలి. ఆయన తణుకు మున్సిపాలిటీకి ఎన్నో సేవలు చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలు టీడీపీకి ఎక్కువ సార్లు పట్టం కట్టారు. అయితే... .తణు కు అనగానే టీడీఆర్ బ్రాండ్లు గుర్తొస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. అంతకు ముందు తణుకు కూర గా యల హోల్ సేల్ మార్కెట్ ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. వ్యాపారం జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎన్టీఆర్ పార్కులో చెత్తను ఊడ్చారు.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.

## టీడీపీ కోసం పుట్టిన పార్టీ జనసేన

మొదటిపేజీ తరువాయి

ఇదంతా చంద్రబాబు ఆదేశాలతో చేస్తున్నదే తప్ప.. ఆయనకంటూ సొంత విధానాలున్నాయా? 11 ఏళ్లుగా చంద్రబాబు కోసం అవకాశవాద రాజకీయాలే చేశాడు కానీ, ఆయన రాష్ట్రం గురించి ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు.

### గెలిచిన ఎమ్మెల్యేల్లో జనసేన నాయకులు ఎంతమంది?

100 శాతం స్ట్రైక్ రేట్ అని పవన్ కళ్యాణ్ చెబుతున్నాడు.. కానీ ఆ సీట్లు సొంతంగా పోటీ చేస్తే రాలేదనే విషయం ఆయన గుర్తుంచుకోవాలి. నిన్న సభలో కూర్చున్న 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీల్లో ..జనసేన నాయకులు ఎంతమంది ఉన్నారో చెప్పాక, స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడి ఉంటే బాగుండేది. గాలికి కొట్టుకొచ్చిన వాళ్లని పెట్టుకుని ప్రజల దురదృష్టవశాత్తో గెలిచారనే విషయం తెలియదా? ఆ అభ్యర్థులంతా చంద్రబాబు పంపినోళ్లు, వైయస్ఆర్‌సీపీ వద్దనుకుని తిరస్కరించినోళ్లు కాకుండా జనసేన తయారు చేసిన నాయకులు ఎంతమంది ఉంటారో చెప్పండి. అదంతా పక్కన పెడితే అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ లో ఎన్ని హామీలు అమలు చేశారో ఎందుకు చెప్పలేకపోతున్నారు? జయకేతనం సభలో ఎన్నికల్లో ఇచ్చిన 143 హామీల ఊసెత్తడం లేదు ఎందుకు? రాజకీయాల్లో సమృద్ధిగా ధనం సంపాదించుకుని ఆరోగ్యం చెడగొట్టుకున్నానని చెబుతున్నాడు. పిఠాపురంలో సభ పెట్టి అన్ని అబద్ధాలు చెప్పాడు. మొన్నటి దాకా ఆదర్శాలు గురించి చెప్పి ఇప్పుడు డాక్టర్ కాబట్టి చేగువేరా ఫొటో పెట్టుకున్నానని చెబుతాడా? మానాన్న హేతువాది, దీపారాధనలో సిగిరెట్ వెలిగించుకునేవాడని చెప్పిన ఈ పవన్ కళ్యాణ్, నిన్నటి సభలో మాత్రం మా ఇంట్లో నిత్యం రామ నామ స్మరణ వినిపిస్తుందని జనం చెవుల్లో క్యాబేజీ పూలు పెడుతున్నాడు. ఎందుకిలా పూటకో మాట చెప్పడం.. తనను తాను గొప్పగా ప్రొజెక్టు చేసుకునేందుకు తండ్రిని కించపరిచేలా దిగజారడం అవసరమా? . దక్షిణాది మీద ఉత్తరాది వారి పెత్తనం, అహంకారం అని మొన్నటిదాకా అరిచి గగ్గోలు పెట్టిన పవన్ కళ్యాణ్ షడన్‌గా కాషాయం ధరించి యూటర్న్ తీసుకున్నాడు. గతంలో ఈ పెద్ద మనిషే విప్లవ భావాలతో తుపాకీ పట్టుకోవాలని చెప్పేవాడు. ఏదో ఒక నిర్ణయం మీద నిలబడకుండా నిత్యం ఎటు గాలికొడితే అటు కొట్టుకుపోవడం తప్ప, ఆయనకంటూ ఒక నిర్ణయం మీద నిలబడే సత్తా లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెడికల్ కాలేజీలు, పోర్టులను చంద్రబాబు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తుంటే పవన్ కళ్యాణ్ మాత్రం నోరెత్తడం లేదు. పైకి మాత్రం తాను నిజాయితీపరుడినని చెప్పుకుంటాడు.. జనసేన ఎమ్మెల్యేలు దోపిడీలు, అవినీతికి పాల్పడుతుంటే ఆయన కంటికి కనిపించడం లేదు. పవన్ కళ్యాణ్‌కి ప్రియాతి ప్రియమైన మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ దోపిడీకి అడ్డే ఉండటం లేదు. జనసేన ఎమ్మెల్యేలు డాక్టర్లను బెదిరించినా తిట్టినా ఆయన కంటికి కనపడదు. నాలుగైదు భాషల్లో చదివి తనకు తానే దక్షిణాది తరఫున ఉత్తరాది నాయకుడినని ప్రకటించుకున్నాడు. కుటుంబ రాజకీయాలు, వారసత్వ రాజకీయాలు ఏంటని ప్రశ్నించాడు. నాయకులు ప్రజల నుంచి పుట్టాలంటాడు.. ఇన్ని మాటలు చెప్పి చివరికి వచ్చిన ఒక ఎమ్మెల్సీ పదవిని అన్న నాగబాబుకే ఇచ్చుకున్నాడు. అవకాశవాద రాజకీయాలలో పవన్ కళ్యాన్.. చంద్రబాబునే మించిపోయాడు. అధికారం ఉంది కాబట్టి జనం వచ్చారని గుర్తుంచుకోవాలి.. అధికారంలో ఎవరున్నా జనం వస్తారని తెలుసుకోవాలి. పవన్ కళ్యాణ్ సీఎం అవుతారని ఇన్నాళ్లు కాపులు అనుకున్నారు.. ఇప్పుడిప్పుడే చంద్రబాబుకి ఊడిగం చేయడానికి పార్టీ పెట్టారని తెలుసుకుంటున్నారు. నన్ను గెలిపించే బాధ్యత నీదేనని సీటు త్యాగం చేయించుకుని గెలిచిన తర్వాత నీవల్ల గెలవలేదని వర్మను ఎగతాళి చేశారు. అక్కరు గడుపుకుని మోసం చేయడంలో చంద్రబాబునే మించి పోయారు పవన్. తనను గెలిపించిన వర్మను నీ ఖర్మ అనేలా విర్రవీగడం మంచిది కాదు. పిఠాపురంలో మొదటిసారే గెలిచారనే సంగతి కూడా మరిచిపోవద్దు. చంద్రబాబు, జగన్‌లా వరుసగా గెలిచిన చరిత్ర మీకు లేదు. నోరుజారి ఇలాగే మాట్లాడితే ఖర్మ మీరు అనుభవిస్తారు.

### పార్టీ మారినంత మాత్రాన నోరు జారితే ఎలా

వైవీ సుబ్బారెడ్డి లేకపోతే బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయాల్లో ఇంతకాలం నిలబడగలిగేవారా? వైయస్ కుటుంబం దయలేకపోతే పదవులు వచ్చేవా? ఎక్కడో ఆస్తులు పోగొట్టుకుని వచ్చి, రాజకీయాల్లో పోగొట్టుకున్నానని చెప్పడం సిగ్గుచేటు. ఆస్తులు ఎక్కడ పోయాయో ఒంగోలు ప్రజలందరికీ తెలుసు. అధికారం ఉన్నంతకాలం విజయసాయిరెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి పెత్తనం చెలాయించి పార్టీ ఓడిపోవడంతో అన్యాయం జరిగిందని చెప్పుకోవడం సిగ్గుచేటు. ఇలాంటి బాలినేనిని నమ్మి పవన్ కళ్యాణ్ రాజకీయాలు చేశాడంటే నాశనం కావడం తథ్యం. వైయస్సార్, జగన్ దయాదాక్షిణ్యాలతో ఎంపీ అయిన బాలశౌరి కూడా వేదిక దొరికింది కదా అని రెచ్చిపోవడం తగదు. ఆయన జీవితం మొత్తం ప్రజలకు తెలుసు. నాలుగేళ్ల తర్వాత పరిస్థితులు మారతాయని గుర్తుంచుకుంటే మీకే మంచిది. దుర్మార్గమైన రాజకీయాలు చేస్తే భవిష్యత్తులో మీకు నూకలు కూడా మిగలవని గుర్తుంచుకోవాలి. కొత్తగా ఎమ్మెల్సీ అయిన నాగబాబు కూడా జగన్ గురించి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు.. ఎవరిదో దయాదాక్షిణ్యాలుంటే తప్ప గెలవలేని అన్నదమ్ములు.. ఢిల్లీ కోటను ఢీకొట్టిన జగన్ గురించి మాట్లాడే స్థాయి ఉందేమో ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ ఓటమి ఎరుగని ధీరుడు. పార్టీ పెట్టిన పదేళ్లలో వైయస్సార్సీపీని అధికారంలోకి తెచ్చాడని చరిత్ర చూసి తెలుసుకోవాలి. వైయస్ కొడుకు కాకపోయుంటే అని వైయస్ జగన్ గురించి మాట్లాడే మంత్రి కందుల దుర్గేష్.. అల్లు రామలింగయ్యకి అల్లుడు కాకపోయుంటే చిరంజీవి ఏమయ్యేవాడో, ఆయన కుటుంబం ఎలా ఉండేదో ఊహించుకోవాలి`` అంటూ అంబటి రాంబాబు చురకలంటించారు.

## జర్నలిస్టుల ముసుగులో అసాంఘిక భాష వాడితే ఊరుకునేది లేదు

మొదటిపేజీ తరువాయి

ఎవడు పడితే వాడు ఏదో ఒక టీవీ, యూట్యూబ్ చానల్ పెట్టుకుని నోటికొచ్చినట్టు మాట్లాడేవాళ్లు జర్నలిస్టులా? మమ్మల్ని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నాం... ఆ భాష వింటుంటే రక్తం మరుగుతోంది. కుటుంబ సభ్యులను అంతేసి మాటలు అంటుంటే... మీరసలు మనుషులే అని వాళ్లను అడుగుతున్నా. మీకు భార్యాబిడ్డలు లేరా? తల్లిదండ్రులు లేరా? ట్విట్టర్ లో తప్పుడు వ్యాఖ్యలతో పోస్టులు పెడుతున్న వాళ్లను అరెస్ట్ చేస్తే, ఆ అరెస్టులను ఖండిస్తున్నారు... మీ అమ్మనో, మీ భార్యనో, మీ చెల్లినో ఈ రకంగా మాట్లాడితే నువ్వు వింటావా? అని ఆ అరెస్టులను ఖండించే వారిని ప్రశ్నిస్తున్నా. నా భార్యను, నా బిడ్డను మాట్లాడుతుంటే నాకు నొప్పి కలుగుతుంది కానీ... ఓ ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పి కలగదా? ఏ సంస్కృతిలో ఉన్నావు నువ్వు? ముఖ్యమంత్రిగా చెబుతున్నా... తోలు తీస్తా ఒక్కొక్కడికి! బట్టలు విప్పదీసి రోడ్డు మీది తిప్పిస్తా! రాజకీ యాల్లో ఉన్నది నేను.. నా గురించి మాట్లాడండి, విమర్శించండి, విశ్లేషించండి... ఇంట్లో ఉన్న ఆడవాళ్లను గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడ్నించి వచ్చింది? ఈ విధంగా తెలంగాణ సంస్కృతిని విషపూరితం చేస్తున్నారు... నోటికొచ్చింది మాట్లాడి వాటిని పోస్టులుగా పెట్టించి పైశాచిక ఆనందం పొందుతున్నారు. వాళ్లు తిట్టిన తిట్లకు అక్కడ నా పేరు తీసేసి మీ పేరు రాసుకోండి... మీకు అన్నం తినబుద్ధి అవుతుందేమో చూస్తా! తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అంటే అంత బలహీనుడు అనుకుంటున్నారా? ఇన్నాళ్లు ఓపిక పట్టాను కాబట్టి సరిపోయింది... మీకెంతమంది ఉన్నారో తెలియదు... నాకు చికాకు కలిగిందని తెలిస్తే లక్షలాది మంది పిల్లలు రోడ్డు మీదికి వచ్చి ఒక్కొక్కరిని బట్టలిప్పదీసి కొడతారు. నేను వద్దంటున్నాను కాబట్టి వారు ఆగుతున్నారు. చట్టాల పట్ల, శాసనాల పట్ల, భారత రాజ్యాంగం పట్ల సంపూర్ణ విశ్వాసం ఉంది కాబట్టి సంయమనం పాటిస్తున్నా... అంతే తప్ప మాకు చేతకాక కాదు. చంద్రశేఖర్ రావు గారూ... మీ పిల్లలకు చెప్పు... ఇది మంచిది కాదు... ఇలా ఏదో చేసి మానసికంగా కుంగదీసి, దెబ్బతీసి రాజకీయంగా ప్రయోజనం పొందుదామని అనుకుంటున్నావేమో!... అలా అని కలలు కంటున్నావేమో... ఇక కుదరదు చంద్రశేఖర్ రావ్! హద్దు దాటినా, మాట జారినా దాని ఫలితం అనుభవిస్తారు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు.





## వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

ఎన్టీఆర్ జిల్లా,జి. కొండూరు ప్రజాభూమి ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శనివారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.రోటరీ క్లబ్ ఆఫ్ గొల్లపూడి వారి సహకారంతో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, విజయవాడ వారి సౌజన్యంతో గొల్లపూడిలో దత్త కళ్యాణ మండపంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించగా,ఈ వైద్య శిబిరంలో వివిధ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. స్పెషలిస్ట్ వైద్యులు,వారి సిబ్బంది సేవలందించారు.ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో సేవా దృక్పథంతో ఏర్పాటు చేస్తున్న ఈ వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.అలాగే వ్యాధులు వచ్చిన తర్వాత తీసుకునే చికిత్స కంటే, వ్యాధులు రాకుండా ముందుగా తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాపాయం ఉండకుండా ఉంటుందన్నారు. మనిషి దైనందిన జీవితంలో ఎక్కువ శాతం మందికి బీపీ, షుగర్ సర్వసాధారణం అయిందన్నారు. అక్కడ రోగులను పరామర్శించి,వారి బాగోగులను తెలుసుకున్నారు.అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.సేవా కార్యక్రమాలు చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ప్రముఖులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## చెరువులు చేరబట్టి ప్లాట్లుగా విడగొట్టి

ప్రజాభూమి పలాస: కబ్జా కోరల్లో పలాస మాలబందచెరువు 23 ఏళ్ల క్రితం ఆగిన దందా మళ్లీ తెరపైకి అధికారులు సహకారంతో రికార్డులు తారుమారు టిడిపి నేతలు పరిచయాలతో కద నడిపించిన కబ్జాదారుడు అధికారులు వస్తుంటారు పోతుంటారు చంటిగాడు మాత్రం లోకల్ అన్నట్లు పలాసలో భూబకాసురులు వ్యవహరిస్తున్నారు రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న జంట పట్టణాల్లో భూకబ్జాలు మాత్రం అడ్డు అదుపు లేకుండా కొనసాగుతూనే ఉన్నాయి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో అంట కాగుతూ భూదందాలకు పాల్పడుతున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిడిపి నేతలు భూ అక్రమాలకు తెగబడుతున్నారని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో చర్చి జరుగుతుంది వారితో రెవెన్యూ అధికారులు ఉద్యోగులు కూడా కుమ్మక్క ఎవరన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి టిడిపి నాయకులుగా చలామణి అవుతున్నవారు ఏకంగా చెరువునే జరాయితీ భూమిగా మార్చేసి రియల్ దందా ప్రారంభించారు మొన్నటికి మొన్న పట్టణ నడిబొడ్డున సర్వే నెంబర్ 219 /3 లో ఉన్న సుమారు మూడు కోట్ల విలువైన 565 చదరపు అడుగుల స్థలాన్ని దక్కించుకునేందుకు టిడిపి నేతల సహకారంతో ఇద్దరు వ్యక్తులు కొందరు బంగారం వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు ఇప్పటికే ఈ అంశం పలాసలో హాట్ టాపిక్ గా మారింది ఇదే తరుణంలో ఎప్పుడో 2002లో మరుగున పడిన చెరువు వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది పలాస తాసిల్దారు కార్యాలయం మార్గంలో కోర్టుకు ఎదురుగా సర్వేనెంబర్ 191/3 లో 80 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న మాల బంధ డబ్బాల చెరువు జిరాయితి భూమిగా మారిపోయింది ఈ చెరువు కబ్జాకు 23 ఏళ్ల క్రితమే కొందరు ప్రయత్నించారు దానిపై 14 అక్టోబర్ 22 లో ఒక ప్రధాన పత్రికలో నిన్నటి చెరువులు నేడపాట్లు అంటూ ఒక కథనం ప్రచురితమైంది మున్సిపాలిటీలో ప్రజాప్రతినిధులు సహకారంతో చెరువును కబ్జా చేసి ప్లాట్లుగా అమ్మేస్తున్నారని కథనంలో పేర్కొన్నారు దీంతో కొన్నాళ్లపాటు అక్రమ దందా నిలిచిపోయింది 2004లో కాంగ్రెస్



అధికారంలోకి వచ్చిన తర్వాత మాలబంద చెరువు అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు ఆ తర్వాత అప్పటి సీఎంకు రెవెన్యూ మంత్రికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి లేఖలు కూడా రాశారు మరోవైపు ప్రజాసంఘాల ప్రతినిధులు సోంపేట కోర్టులో ఓఎస్ 43/2002 నెంబర్ తో దావా వేశారు దీనిపై తహసీల్దార్ వివరణ సంతృప్తిగా లేకపోవడం రికార్డులు ట్యాంపరింగ్ చేశారన్న ఆరోపణలతో ఆయనపై స్థానికులు 2006 ఫిబ్రవరి 22న ఫిర్యాదు చేశారు అలాగే కలెక్టర్ ను కలిసి చెరువు ఆక్రమదారులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## -శిక్షణలో నైపుణ్యత పెంపొందించుకోవాలి-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం హిందూపురం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో మాట్లాడారు. అనంతరం అక్కడే ఉన్న చేనేత కార్మికులతో మాట్లాడి పట్టు చీరలను ఎలా సిద్ధం చేస్తారు, ఒక చీర సిద్ధం చేయడానికి ఎన్ని రోజులు పడుతుంది, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మెళకువలు నేర్చుకోవాలన్నారు. ఇళ్లలో కుట్టు మిషను ద్వారా ఉపాధి దొరుకుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం శిక్షణ పొందిన ప్రతి మహిళకు కుట్టుమిషన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గం లో ఒక నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. చేనేత వస్త్రాలకు మెళకువలు కూడా నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించండి- కలెక్టర్‌ను కోరిన పాత్రికేయులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ ను పాత్రికేయులు కోరారు. శనివారం జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో కలెక్టర్ ను కలిసి ఈ విషయంపై వినతిని అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు గత 20 సంవత్సరాలుగా హిందూపురం జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించలేదన్నారు. ఈ విషయంపై ఇప్పటికే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, రెండు నెలల్లో అందరికి ఇంటి స్థలాలను కేటాయించే విధంగా చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారన్నారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ ఇప్పటికే ఈ విషయంపై స్థానిక అధికారులతో చర్చించామని, అందరికీ నిబంధనల మేరకు ఇంటి స్థలాలను కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి ప్రశాంత్, పాత్రికేయులు షబ్బీర్, రమేష్, అల్లీపీరా, గంగప్ప, ప్రకాష్, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ ఆదేశాలతో జ్యోతి క్షేత్ర కూల్చివేత భవనాల పునర్నిర్మాణ పనులు వేగవంతం..



ప్రజాభూమి పోరుమామిళ్ల:

శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో ఇటీవల ఫారెస్ట్ అధికారులు కూల్చివేసిన భవనాలను మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు కూల్చి వేసిన భవనాల పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.. జ్యోతి క్షేత్ర సమస్యపై మంత్రి స్పందించడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కాశిరెడ్డి నాయన భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.. జ్యోతి క్షేత్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.. అతి త్వరలో కూల్చివేసిన భవనాలను పూర్తి చేసి పున ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

# కేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి పంపిణీ



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని సెంటెన్స్ స్కూల్లో పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు కేపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోల ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు చేతులమీదుగా విద్యార్థులకు పెన్నులు, అట్టలు, కామ్ బాక్స్ లు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు బాగా రాసి ఫస్ట్ మార్కులు సాధించాలన్నారు. ఫస్ట్ మార్కులు సాధించడంతో పాఠశాలకు, తల్లిదండ్రులకు ,గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రతి ఒక్కరూ పరీక్షలకు వెళ్లేటప్పుడు నీళ్ల బాటలు తీసుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది కుల ప్రసాద్ యువసేన పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పెన్నుల వితరణ



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయి చైతన్య విద్యాసంస్థల కరస్పాండెంట్ నారాయణరెడ్డి సహకారంతో పులివెందుల తాలూకా వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం 10 వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు బాగా రాయాలనే ఉద్దేశంతో పులివెందులోని గవర్నమెంట్ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం చైతన్య జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ నారాయణరెడ్డి,రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి లు మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి ప్రతిభ చూపాలని విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని కోరుకున్నారు .పదో తరగతి విద్యార్థులు కోసం పెన్నులు వితరణ చేసిన సాయి చైతన్య విద్యా సంస్థల కరస్పాండెంట్ నారాయణ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పులివెందుల తాలూకా వైసిపి యువజన విభాగం నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# చలువ పందిర్ల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన చైర్మన్



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న బస్సులు నిలుపు స్థలంలో చలువ పందిర్లు వేసేందుకు శనివారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువ కావడంతో ప్రయాణికులు, విద్యార్థులు, ఎండ త్రివత నుండి తట్టుకునేందుకు చలువ పందిర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం నుండి ఈ చలువ పందిర్లు వేయించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ చలువ పందిర్లు వేయడం వలన ప్రయాణికులకు కొంత ఉపశమనం కలుగుతుందన్నారు.

# హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు రద్దు చేయాలి

## -బడ్జెట్ లో రాయలసీమ ప్రాజెక్టులకు చిన్న చూపు తగదు

## -ఐక్యంగా ఉద్యమించి సాధించుకోవాలి -జలసాధన సమితి నేతలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ప్రధాన కాలువ లైనింగ్ పనులను వెంటనే రద్దు చేయాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సంబంధిత ప్రాజెక్టు కాలువ వెడల్పు చేయాలని కోరుతూ జలసాధన సమితి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ లో ఉన్న కల్లూరు సుబ్బారావు విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జలసాధన సమితి నాయకులు మాట్లాడుతూ, గత ఐదారు సంవత్సరాల నుండి హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తున్నప్పటికీ ఆశించిన ప్రయోజనం నెరవేరలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కొన్ని చెరువులు మాత్రమే నీరు ఇస్తున్నారని, ఈ సంవత్సరము 27 టీఎంసీలు రాగా అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు 24 టీఎంసీలు వచ్చాయని, ఉమ్మడి జిల్లాలో 2500 చెరువులు ఉండగా 89 చెరువులకు మాత్రమే నీరు ఇచ్చారని, ప్రతి సంవత్సరము ఈ విధంగా కొన్ని చెరువులు కు మాత్రమే నీరు ఇస్తే ఆశించిన ప్రయోజనం నెరవేరదని పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశించిన విధంగా రాయలసీమలో ఆరు లక్ష ఎకరాలకు, ఉమ్మడి జిల్లాలో 3,45,000 వేల ఎకరాలకు నీరు ఇవ్వగలిగితేనే దాని ప్రయోజనం ఉంటుందని, ఈ దశలో హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి నూరు టీఎంసీలను ఎత్తుపోసుకుని కొత్త ఆయకట్టుకు నీరు ఇస్తేనే ఉమ్మడి జిల్లాకు ప్రయోజనం ఉంటుందని, ఇలాంటి పరిస్థితుల్లో కాలు వెడల్పు చేయకుండా లైనింగ్ చేయటం వల్ల ప్రయోజనం లేదని తెలిపారు. కావున హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను రద్దు, కాలువను వెడల్పు చేయాలని, మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా 265 చెరువులకు నీళ్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం 35-40 చెరువులకు మాత్రమే నీరు ఇస్తున్నారని తెలిపారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ ను1500 క్యూసెక్కులకు వెడల్పు చేయాలని, ఇందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. గత పది ఏళ్ల బడ్జెట్ లో సాగునీటి రంగానికి కోస్తా ప్రాంతంలో 85% ఖర్చు చేస్తే ,రాయలసీమకు కేవలం 15% మాత్రమే బడ్జెట్ లో ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చినప్పుడు రాయలసీమ పట్ల ఇదే వివక్షత కొనసాగుతున్నదని, ఇప్పటికైనా రాజకీయ నాయకులు కళ్ళు తెరవాలని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో వ్యవసాయాన్ని బతికించడం కోసం కరువులు, వలసలు, రైతుల ఆత్మహత్యల నుండి కాపాడుకోవడం కోసం నీళ్ల కోసం పార్టీలకతీతంగా ఉద్యమ ఉద్యమించి ఉమ్మడి జిల్లాను రక్షించుకోవాలని జలసాధన సమితి నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జలసాధన సమితి గౌరవాధ్యక్షులు సీనియర్ అడ్వకేట్ రామచంద్రారెడ్డి, అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, ఓ పి డి ఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రచయిత సడ్లపల్లి చిదంబర రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, జలసాధన సమితి నాయకులు ఫరూక్, జమీల్, అమానుల్లా, దాసరి హరి, తిప్పేస్వామి, నవీన్, పరిగి రాజేష్, ఎస్ యు సి ఐ పార్టీ నాయకులు గిరీష్, సిఐటియు నాయకులు రాము , బి ఎస్ పి నాయకులు కిష్టప్ప, పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గంగిరెడ్డి, చైతన్య సంస్థ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం నగర పంచాయతీలో అంతా అవినీతి మయమే....

**ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు గడ్డల కరిగిపోతున్నాయి.**
**పారిశుద్ధ్య లోపం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే...**
**చైర్మన్ కి అవగాహన లోపం తో కొట్టుమిట్టాడుతున్న నగర పంచాయతీ..**
**అంశాలన్నీ వచ్చే మీటింగ్లో చర్చిద్దాం మీటింగ్ ముగిసింది అని లెగిసిపోయిన చైర్మన్ అలమండ సత్యవతి**



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం చైర్పర్సన్ అలమండ సత్యవతి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. పట్టణంలో 20 వార్డులు ఉండగా పారిశుధ్య కార్మికులు కేవలం ఆరుగురు మాత్రమే ఉండగా మరో 24 మంది తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏలేశ్వరం పట్టణమంతా పారిశుధ్య లోపంతో దోమల బెడద ఏర్పడి ప్రజలు అల్లాడిపోతున్నారని కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు అధికారుల దృష్టికి చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాక నగర పంచాయతీ పరిధిలో ఉన్న 20 వార్డులలో గోతులు కుక్కలు మరీ ఎక్కువగా ఉండి గత నెలలో సుమారు 30 మందికి కోతులు కుక్కలు గాయపరిచి ఆసుపత్రి పాలయ్యారని వీటి పై చర్య తీసుకోరా అని అధికారులను నిలదీసిన కౌన్సిలర్ సుంకర హైమావతి ప్రశ్నించారు. గ్రామపంచాయతీ బిల్లు కలెక్టర్ పెంకె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటి పన్ను వసూళ్లలో అనేక అవకతవకలు జరిగాయని అంతేకాక మూడో వార్డులోని వినోబావే కాలనీలో ఇంటి పన్నుల్లో అవినీతికి జరిగిందని వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు బాబు ఆరోపించారు. ఇంటి పన్ను విషయంలోనే కాకుండా అన్ని విషయాలలో బిల్లు కలెక్టరు ప్రేరణతో అవినీతి జరిగిందని ఆయన అధికారులను నిలదీశారు అయితే బిల్లు కలెక్టర్ పెంకె శ్రీనివాసరావు నగర పంచాయతీ కార్యాలయంలోని అన్ని తానే వ్యవహరిస్తూ పలువురు గ్రామస్తుల వద్ద అవినీతికి ఒడిగడుతున్నారని బదిరెడ్డి గోవిందు బాబు ఆక్షేపించారు. గ్రామంలోని ఇంటి పన్నులు వేసే అధికారము ఏ అధికారికి ఉందని ఆయన అధికారులను నిలదీశారు. శనివారం కౌన్సిల్ మీటింగ్ ఉందని ముందుగా వెల్లడి చేసిన శ్రీనివాసరావును పర్మిషన్ ఇచ్చి తన అత్తగారి గ్రామానికి ఎందుకు పంపారని బదిరెడ్డి గోవిందబాబు కమిషనర్ ఎం సత్యనారాయణ న్ని నిలదీశారు. అయితే



తన అత్తగారి నూతన గృహప్రవేశం ఉందని దాన్ని చూసుకుని వెంటనే వచ్చేస్తానని పర్మిషన్ తీసుకుని వెళ్లారని తాను సెలవు ఇవ్వలేదని సభకు కమిషనర్ సత్యనారాయణ వెల్లడించారు. అవినీతి ఆరోపణలు ఉన్న బిల్ కలెక్టర్ శ్రీనివాసరావును ఎందుకు పర్మిషన్ ఇచ్చారని సమావేశం అనంతరం పంపించవలసిందని ఇది ఒక పథకం ద్వారానే అధికారులు పంపించడం జరిగిందని కౌన్సిలర్లు ఆరోపించారు. నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో ప్రతి విషయాన్ని నగర కమిషనర్ ఎం సత్యనారాయణ కౌన్సిలర్లకు నిలబడి సమాధానం చెప్పవలసి ఉండగా ఆయన సభ ముగిసే వరకు కూర్చునే కౌన్సిలర్లకు సమాధానం చెప్పడం విడ్డూరం.....

ఇది ఇలా ఉండగా 2012 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఏలేశ్వరం పంచాయితీ నగర పంచాయతీగా రూపాంతరం చెందినప్పటి నుండి నగర్ పంచాయతీకి వచ్చిన నిధుల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని నగర పంచాయతీలో అభివృద్ధి శూన్యంగా కనిపిస్తుందని కానీ వచ్చిన నిధులు ఎలా ఖర్చు చేశారో లిఖితపూర్వకంగా తమకు తెలపాలని కౌన్సిలర్లు అధికారులను ఒక విధంగా హెచ్చరికతో తెలిపారు. నగర పంచాయతీలో అభివృద్ధి పనులన్నీ కూడా తూ తూ మంత్రంగానే జరిగాయని కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. గత నెలలో జరిగిన మహాశివరాత్రి సందర్భంగా నగర పంచాయతీ నుండి ఖర్చు చేసిన ఆరు లక్షల రూపాయల జమా ఖర్చులను సభకు వెల్లడించాలని కౌన్సిలర్లు పట్టు పట్టారు. ప్రతిసారి కౌన్సిల్ సమావేశంలో వట్టి మాటలతో అధికారులు తమను సమావేశం నుండి పంపుతున్నారని అధికారంలో ఉన్న లేదా ప్రతిపక్షంలో ఉన్న అధికారుల వ్యవహార శైలి మారటం లేదని ఎద్దేవా చేశారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులపై నిషితముగా తమకు లిఖితపూర్వకంగా అందజేస్తే గాని తాము సభ నుండి బయటకు వెళ్ళమని వైసిపి పార్టీకి చెందిన ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న కౌన్సిలర్లు కూర్చున్నప్పటికీ నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి సభ ముగిసింది మిగతా అంశాలు వచ్చే సమావేశంలో చర్చిద్దాం అని చెప్పి వెళ్లిపోవడం ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం తంతుగా జరుగుతున్నదని ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆరోపించారు. నగర పంచాయతీ పరిధిలో ఉన్న వీధిలైట్ల వ్యవహారం పెద్ద కుంభకోణంగా మారిందని కుక్కలు కోతులు బెడదతో ఉన్న పట్టించుకోని అధికారులుగా మిగిలిపోతున్నారని కౌన్సిలర్లు నిషిద్ధముగా విమర్శించారు. నగర్ పంచాయతీ పై చైర్ పర్సన్ అలమండ సత్యవతికి అవగాహన లేకపోవడం సమావేశానికి వచ్చేటప్పుడు సభలో ఒక్క ముక్కైనా మాట్లాడకుండా కూర్చొని అధికారులు తెలిపిన వెంటనే సమావేశం ముగిసింది వచ్చే సమావేశంలో మిగతా విషయాలు మాట్లాడుకుందాం అనే రెండు ముక్కలతో ఆమె సభ నుండి వెళ్లిపోవడం పదవి చేపట్టిన నుండి ఇప్పటివరకు జరుగుతూనే ఉందని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. నగర పంచాయతీలో ఉన్న కుక్కలను పట్టుకొని తుని పట్టణంలో ఏర్పాటు చేయబోతున్న పశు వైద్య శిబిరానికి తరలించి వాటికి ఆపరేషన్లు చేయించి అనంతరం తిరిగి పట్టణంలో తీసుకుని వస్తామని వచ్చే సమావేశంలో కల్లా చర్యలు చేపడతామని కమిషనర్ ఎం సత్యనారాయణ సభకు తెలిపారు.










# పోటా పోటీగా సాగిన వేలంపాట: పులివెందుల మార్కెట్ కూరగాయల, జంతువధ శాల, పార్కింగ్ వేలం పాట

## 90 లక్షల పైచిలుకు మున్సిపాలిటీకి ఆదాయం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం మున్సిపాలిటీకి కూరగాయ ల దినసరి గేటు వసూలు, జంతువధశాల, లారీల పార్కింగ్ రసవత్తరంగా సాగింది. ఈ వేలంపాటను శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాముడు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో చైర్మన్ వరప్రసాద్ పాల్గొని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గేటు వసూలు చేయాలని గుత్తేదారులకు సూచించారు. అనంతరం ఆర్ఐ మధు ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించారు ముందుగా జంతు వధశాలకు 3 లక్షల 34000 సర్కార్ వారి పాట నిర్వహించగా 4 లక్షల4 1 వేల రూపాయలు సుశీలమ్మ హెచ్ పాట పాడి దక్కించు కున్నారు. అలాగే పార్కింగ్ సంబంధించి సర్కారు వారి పాట 30 లక్షల 34 వేల రూపాయలు పెట్టగా 34 లక్షల 35 వేల రూపాయలకు పద్మావతి వేలంపాటి దక్కించుకున్నారు.



అలాగే కూరగాయల మార్కెట్ కు సంబంధించి 44 లక్షల 47 వేల రూపాయలు సర్కార్ వారి వేలంపాట వేయగా 51 లక్షల 35000 హెచ్చు పాట పాడే పాడి శ్రీనివాస రెడ్డి దక్కించుకున్నారు. మొత్తం90,11,000 మున్సిపాలిటీకి ఆదాయం.ఈ సందర్భంగా కమిషనర్ రాముడు మాట్లాడుతూ మీరు పాడిన పాటకు 18 శాతం జిఎస్టి కలిపి మొత్తం డబ్బును సోమవారం లోపల చెల్లించాలన్నారు. అలా చెల్లించిన యెడల పాడిన సవాలు క్యాన్సల్ చేయడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 12 లక్షల పైచిలుకు మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుందని వారు తెలిపారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గేటు వసూలు చేయాలన్నారు. అలాగే ఎవరైనా ఎక్కువ వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తే వారు పాడిన సవాల్ ను క్యాన్సల్ చేయడం జరుగుతుందన్నారు. డబ్బులు కూడా రిటర్న్ ఇవ్వడం కుదరదన్నారు. ప్రభుత్వ నిర్వహించిన ధరల పట్టిక ఉన్న రసీదు పుస్తకాలను మున్సిపాలిటీ మీకు అందిస్తుందన్నా రు. పుస్తకాల్లో ఉన్న డబ్బులకన్నా ఎక్కువ వసూలు చేసిన వారిని తొలగించడం జరుగుతుం దన్నారు. మీరు కట్టే ప్రతి రూపాయి మున్సిపాలిటీ అభివృద్ధికి అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఇప్పుడే చూసుకోవాలి అని వేలం పాడిన తర్వాత ఎవరు బాధ్యులు కాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జై కేతనం సభను జయప్రదం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు

### పోలవరం శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

జై కేతనం సభను జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరుకు ప్రత్యేక ధన్యవాదాలు అని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.పిఠాపురం/ చిత్రాడ గ్రామం వద్ద జరిగిన మన జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ, జయకేతనం సభకు పోలవరం, చింతలపూడి, గోపాలపురం నియోజకవర్గల నుంచి భారీగా తరలివచ్చి విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు వీరమహిళలకు, జన సైనికులకు, అభిమానులకు,సామాన్య ప్రజానీకానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను .శ్రేణులందర్నీ ఏకం చేసి సభకు తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించి,వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చేందుకు కృషి చేసిన కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షులకు,పట్టణ అధ్యక్షుడు,మండల కమిటీ సభ్యులకు,గ్రామ కమిటీ అధ్యక్షులకు,గ్రామ కమిటీ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి కి ,కార్యదర్శి గడ్డమనుగు రవి కి,చింతలపూడి ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య కి, గోపాలపురం ఇంచార్జ్ సువర్ణ రాజు కి , జిల్లా సంయుక్త కార్యదర్శులు మొద్దు తేజ , పాదం కృష్ణ కి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదములు అన్నారు.మనమందరం ఇదే విధంగా మన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ ఎదగడంలోనూ మీ సహాయ - సాకారాలు , ప్రజలకు మంచిపనులు చేయడం లో తోడుండాలని ఆశీస్తూ నట్లు చెప్పారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం ఎంపీడీవో వెంకటలక్ష్మి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



పర్యావరణాన్ని పరిరక్షిద్దాం ప్లాస్టిక్ను నిషేధిద్దాం అంటూ ఎంపీడీవో వెంకట్ లక్ష్మి అన్నారు.జీలుగుమిల్లి లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ని నిరోధించండి పర్యావరణాన్ని కాపాడంటూ నినాదాలు చేశారు. పలు దుకాణదారులకు ప్లాస్టిక్ రాహిత్యం పై కొన్ని సూచనలు తెలియపరిచిన డి. ఎల్.పి.ఓ ఎండి రజాహుల్లాహ్ , ఎంపీడీవో వెంకటలక్ష్మి, సర్పంచ్ చిర్రి జగదాంబ, వెలుగు ఏపీఎం ఝాన్సీ, సెక్రెటరీ అశోక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ, దుకాణదారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సోమరాజును కలిసిన మండల బిజెపి నాయకులు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్సీ సోమరాజు అన్నారు. సోము వీర్రాజు కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా రాజమండ్రి వారి కార్యాలయం నందు కలసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ,మండల బిజెపి గౌరవాధ్యక్షులు కొండపల్లి దుర్గాప్రసాద్ , మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు ,మరియు మండల బిజెపి కార్యదర్శి పులగం వెంకటసుబ్బారెడ్డి , బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ భీమిరెడ్డి సత్యవర ప్రసాద్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి

### ఐటిడిఎ పిఓ కె.రాములు నాయకే. విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్ల పంపిణీ.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని ఐటీడీఏ పీవో కె.రాములు నాయక్ అన్నారు. మండలంలోని తెల్లంవారిగూడెం,గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం సొసైటీ ఫర్ ఆర్టిసన్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్ మాట్లాడుతూ ఆర్టిసన్ సంస్థ విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్లను అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని, ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి శేఖర్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏ డి హెచ్ అపర్ణ లక్ష్మి, డివైఈవో జి రామ్మోహన్, గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారిణి శ్రీవిద్య, ఏ ఎం ఓ శిరమయ్య, సీఎంఓ శ్రీనివాస్, హెచ్ఎం వసుంధరమ్మ, తదితరులు హాజరయ్యారు.

## టిడిపి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫ్యాడ్లు పెన్నులు పంపిణీ

ప్రజాభూమి, వేలేరుపాడు



మండలంలోని శివకాశి పురం ఆశ్రమ పాఠశాలలోను, భూదేవి పేటలోని కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థినిలకు టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో శనివారం ఫ్యాడ్లు ,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, పరీక్షల్లో ప్రతిభ కనబరచాలని, మీ పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సంతృప్తి నివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శాఖమూరి సంజీవులు, కొమ్మన వెంకటేశ్వరరావు, భేతి శ్రీను, కుకునూరు రాంబాబు, సత్తిబాబు, ఆకుల దొరబాబు తదితరులంతా ఉన్నారు.

## విలేఖరి కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



బ్రెయిన్ క్యాన్సర్ తో చికిత్స పొందుతూ హేమంత్ భార్య ఇటీవల ఏలూరు ఆస్పత్రిలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బాలరాజు ఆయన ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.జీలుగుమిల్లి మండలం వంకావారి గూడెం గ్రామానికి చెందిన తెల్లం హేమంత్ భార్య వెంకటలక్ష్మి ఇటీవలే మృతి చెందడం తో ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

### లంచాల కోసమే నాన్ లోకల్ పేరిట ఇబ్బంది పెడుతున్నట్లు తమ పర్యటనలో వెల్లడయ్యింది. ముంపు గ్రామాలలో కాంగ్రెస్ కమిటీ పర్యటన

ప్రజాభూమి, వేలేరుపాడు





రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు విషయంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారే నిర్వాసితుల విషయంలో వారికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని బృందం నాయకులు పేర్కొన్నారు. శనివారం పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురి అయ్యే పలు గ్రామాలలో ఈ బృందం పర్యటించింది. ఈ పర్యటనలో నిర్వాసితులు పాలకుల చేతిలో ఎదుర్కునే పలు సమస్యలను ,వారి నుంచి స్వయంగా విని నమోదు చేసుకొని, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చేసేందుకు సంసిద్ధులై ఉన్నారని బృందంలోని నాయకులు పేర్కొన్నారు. ఈ విధంగా మండలంలోని రేపాకగోమ్ము, తాటుకూరుగోమ్ము, పంచాయతీల పరిధిలోని ఎర్ర బోరు ,నడిమిగుమ్ము కాలనీ, తాటుకూరుగుమ్మ కాలనీ, శుద్ధగుంపు, పాతపూచరాల, తదితర గ్రామాలలో పర్యటించారు. ఆయాచోట్ల నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తాము అనాది నుంచి ఇక్కడే ఉంటున్నప్పటికీ, కావాలని అధికారులు స్థానికేతరులుగా పేర్కొంటూ! నాన్ రెసిడెన్షియల్ పేరుతో తమకు పోలవరం ప్యాకేజీలు దరిచేరకుండా అడ్డుకుంటున్నారని, అసలు ఈ గ్రామానికి సంబంధం లేని ఎందరికో ఇప్పించిన ఘనత స్థానిక అధికారులకే దక్కిందని ఏకరూపెట్టారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వాలు మారిన అధికార యంత్రాంగం వారే ఉండటంతో అన్యాయం జరిగిన వారికి న్యాయం చేసే పరిస్థితిలే కనిపించడం లేదని బృందం ముందు వాపోయారు. గత టిడిపి ప్రభుత్వంలో కాంటూర్లు లేకుండా గోదావరి వరద ముంచేత్తే వరకు అంటే భూదేవిపేట వరకు ఎస్సీ ఈ ఎస్ నెంబర్లు కేటాయించి అన్ని రకాల సర్వేలు పూర్తి చేయడం జరిగిందని ఆ సమయంలో గృహ నష్టపరిహారాలకు సంబంధించిన అంచనాలు సైతం పూర్తి చేయటం అందరికీ తెలిసిందే అన్నారు. తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ సర్వే లను పక్కనపెట్టి వారు స్వయంగా మరో బూటకపు సర్వే చేసి, కొందరిని కొట్టి కొందరికి పెట్టారని. ఈ విధంగా ఎంతోమంది అభాగ్యులకు గృహ నష్టపరిహారాలు భారీ ఎత్తున తగ్గిపోవడం విచారకరంగా పేర్కొన్నారు. వారి పరిపాలనలో ఒక పైసా నష్టపరిహారం అందించక పోగా రికార్డుల్లో ఎంతో నిరుపేదలవి గృహ నష్ట పరిహారాలు తగ్గించేసి వారికి అనుకూలమైన వారికి పెంచు కోవడం జరిగిందని ఆరోపించారు. ఆ ప్రభుత్వం అంత చేసినప్పటికీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అదే బాటలో అవి ఏమీ పట్టించుకోకుండా! (గుడ్డెద్దు చేలో పడ్డ చందంగా) పరిహారాలను పంపిణీ చేయడం మరి ఎంతో విడ్డూరంగా ఉందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా వాస్తవ సర్వేలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్క నిర్వాసితులకు న్యాయం చేసేలా చూడాల్సిందిగా ఏకరు పెట్టుకున్నారు. అన్నిటికన్నా ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ప్యాకేజీలు వర్తింపజేయాలని కటాఫ్ తేదీలతో సంబంధం లేకుండా తరలించే నాటికి 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్క నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. ఇవన్నీ స్వయంగా విని నమోదు చేసుకున్న కాంగ్రెస్ బృందం నాయకులు మాట్లాడుతూ తమను కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పంపించింది నిర్వాసితులు న్యాయం చేయాలని అక్కడ సమస్యలన్నీ స్వయంగా తెలుసుకొని తనకు సమర్పించాలని కోరినందుని తాము ఈ పర్యటనకు రావటం జరిగిందని తూచా తప్పకుండా ప్రతి ఒక్క సమస్యను ఆమె దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేందుకు కృషి చేయగలమని హామీ ఇచ్చారు. ఇదేకాక సాధ్యమైనంత త్వరలో షర్మిల రెడ్డి ముంపు మండలాల్లో పర్యటించనున్నారని ,ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బృందం నాయకులు ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి ,రాజనాల రామ్మోహన్ ,గౌతు సత్యాంద్ర, బండి విజయభాస్కరరావు, వేలేరుపాడు మండల నాయకులు అధ్యక్షులు కొల్లూరు సత్యనారాయణ (సత్తిపండు), నాయకులు వలగాని సమ్మయ్య గౌడ్, సఫీ, ఇబ్రహీం, శంకర్, వెంకటస్వామి, భీమయ్య తదితరులంతా ఉన్నారు.

## పెద్దవాగు ప్రాజెక్టు ప్రాంగణంలో జరిగే రైతు ఆవేదన సభను విజయవంతం చేయండి.

### ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగం వేడుకోలు

ప్రజాభూమి ,వేలేరుపాడు







తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లోని సాగుకు ఉపయోగపడే తెలంగాణ పరిధిలోని అశ్వరావుపేట మండలం పెద్దవాగు ప్రాజెక్టు ప్రాంగణంలో 17న సోమవారం సాయంత్రం మూడు గంటలకు జరిగే రైతు ఆవేదన సభను విజయవంతం చేయాలని ఆయకట్టు రైతాంగం ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం జరిగే ఈ సభకు ఎస్సీ ఎస్టీ కేంద్ర ,జాతీయ గిరిజన కమిషనర్, మరియు ప్రాజెక్టు సంబంధిత ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు హాజరుకానున్నారని, కావున ఆయకట్టు పరిధిలోని రైతులంతా విధిగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వారికి విన్నవించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ఉండటానికి తెలంగాణ పరిధిలో ఉన్నప్పటికీ ఆంధ్ర పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించే దని, అటువంటిది గత ఏడాది వరదల్లో కట్ట తెగిపోయి ఎంతో నష్టాన్ని చేకూర్చిన సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పరిధిలోని భూములన్ని సాగునీ రంధక నిరుపయోగంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును పునరుద్ధరించకుంటే ఎంతో మంది రైతులు తీవ్రంగా నష్టపోయే దుస్థితి నెలకొన్నందున ఇరు ప్రభుత్వాలను వేడుకోవడం జరిగిందని , తధానుగుణంగా 17న సోమవారం అదే ప్రాంగణంలో "స్పిల్వే" వద్ద సాయంత్రం మూడు గంటలకు భారీ ఎత్తున రైతు ఆవేదన సభ నిర్వహించదలసామని, కావున ప్రతి ఒక్క రైతు హాజరై సభను విజయవంతం చేయాలని రైతాంగం వేడుకుంటుంది.

## నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. బుట్టాయిగూడెంలోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిసి రోడ్లు నిర్మాణం, త్రాగునీటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని పంచాయితీలలో బడ్జెట్ నిధులు ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాలు సమకూర్చే విషయంలో పంచాయితీ కార్యదర్శులు జాప్యం చేస్తున్నారని కొన్ని గ్రామాల ప్రజలు బొరగం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల రూపకల్పనకు ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తుందని తెలిపారు. దుబాయ్ కి చెందిన పారిశ్రామికవేత్త మనోజ్ కేశవన్ గిరిజన ప్రాంతాలలో యువతకు ఉపాధి అవకాశాల కొరకు పరిశ్రమలు ఏర్పాటు చేయడం గురించి చర్చించారని చెప్పారు. రాబోయే పరిశ్రమలకు నైపుణ్యంతో కూడిన యువత ఎంతో అవసరం ఉందని, సరైన శిక్షణ లేకపోవడంతో గిరిజన య ు ు వ త ఉ పా ధి అవకాశాలను కోల్పోతు న్నారని, దీనికి పరిష్కా రంగా ప్రతి ఐటీడీఏ పరిధిలో పరిశ్రమలకు అనుగుణంగా యువతకు నైపుణ్యా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం మనోజ్ ముందుకు వచ్చి, ట్రైకార్ సహాయం కోరినట్లు తెలిపారు. దీనిపై సాధ్యాసాధ్యాలు పరిశీలించి, విధి విధానాలు రూపొందించి, ప్రతి ఐటీడీఏలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పలు పంచాయతీల గ్రామస్తులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాకాల మండలంలో పలు అభివృద్ధిపనులుప్రారంభోత్సవాలు..!

### -సుమారు 4 కోట్లుతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ ..

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, దామల చెరువు పంచాయతీలో యన్.అర్.జి.యస్ నిధులతో ..సుమారు నాలుగు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు కలసి ప్రారంభించారు.ముందుగా దామల చెరువు చేరుకున్న ఎమ్మెల్యేకి, ఎంపీకి మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అనంతరం దామలచెరువు పంచాయతీలోనిర్వహించిన బహిరంగ సభలో అభివృద్ధి అంటే ఏమిటో తెలియని దామలచెరువు పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల ఆశయాలునెరవేరుస్తున్నామన్నారు. అంతేకాకుండా పాకాల మండలంలో ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. మామిడి రైతులను దృష్టిలో ఉంచుకొని, మ్యాంగో బోర్డు ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సహకారంతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాకాల జడ్పిటిసి నంగాపద్మజా బాబు రెడ్డి,ఎంపీటీసీ రాజ్యలక్ష్మి,గౌతమి,నాగూర్ బి,నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు సావిత్రి,బోయపాటి నాగరాజ నాయుడు,చలపతి నాయుడు,కోటి నాయుడు,చిన్నబ్బ నాయుడు,మధు నాయుడు,నాగరాజు నాయుడు,గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘునాథ నాయుడు,మోహన్,కుమారస్వామి,పురుషోత్తం,తదితరులుపాల్గొన్నారు.

## కలసికట్టుగా పనిచేద్దాం.. పార్టీని బలోపేతం చేసుకుందాం..!

### -చిన్న, చిన్న విభేదాలు పక్కనపెట్టి అందరూ ఏకం కావాలి..

### -ఆత్మీయ సమావేశంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..

ప్రజాభూమి,చంద్రగిరి:




"రాజకీయాల్లో కలసికట్టుగా పనిచేస్తే అద్భుత విజయాలను సొంతం చేసుకోవచ్చు.. గత ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేశారు.. ప్రజలు మార్పు కోరుకున్నారు.. అధికారం పోయింది.. మళ్లీ అధికారంలోకి వచ్చేంత వరకు మన ప్రజల తరపున పోరాటం చేయాలి.. ఇప్పుడు మనకు పోరాడే సమయం వచ్చింది.. కలసికట్టుగా పనిచేద్దాం.. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుందాం.. మన పార్టీలో నాయకుల మధ్యన ఏదైనా చిన్న, చిన్న విభేదాలు వుంటే కూర్చుని పరిష్కరించుకుందాం.. ఒక కుటుంబంలో నలుగురు మధ్యన విభేదాలు వస్తుంటాయి.. అలాగని ఆ కుటుంబంలో ఎవ్వరికి ఆపద వచ్చినా అందరూ ఒక్కటవుతారు.. అలాగే మన పార్టీ కూడా ఒక కుటుంబం వంటిది.. చిన్న పాటి విభేదాలను పక్కనపెట్టి అందరూ ఐక్యతతో కలసిరావాలి.. ప్రతిపక్షం మన పార్టీకి కొత్త ఏమీ కాదు.. పోరాటాలతో పుట్టిన పార్టీ పోరాడటంలో జగనన్నను మించిన వారు ఎవ్వరు లేరు.. ఆయనే మనందరికీ స్ఫూర్తి.. ఇప్పుడు మనకు పోరాడే సమయం వచ్చింది.. ప్రజల పక్షాన కలసి మెలసి పోరాడుదాం..ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళదాం.. మీలో ఒక్కనిగా.. మీ కుటుంబం సభ్యునిగా ఎవ్వరికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటా.. ఎప్పుడూ పార్టీ కార్యక్రమాలే కాదు.. వ్యక్తిగతంగా ఏ కార్యక్రమానికి పిలిచినా వస్తా.. మనమందరం కలసి మెలసి పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చోబెట్టాలి." అంటూ చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డివెల్లడించారు.పాకాల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో శనివారం ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క నాయకుడుని ఆప్యాయంగా పలకరించి ఎవ్వరికి ఏ సమస్య వచ్చినా తనకు తెలియపరచాలన్నారు. మండలంలో ఏ ఒక్క నాయకుడుని పోలీసులు బెదిరించినా ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి అతనని బయటకు తీసుకు వచ్చేంత వరకు పోరాడితే పోలీసులు కూడా చట్టాన్ని అతక్రమించి అడ్డదిడ్డంగా పనిచేసే అవకాశం ఉండదన్నారు. ప్రభుత్వ అధికారులు ఎక్కడ తప్పు చేసినా నిలదీస్తే మరోసారి ఆ తప్పు జరగకుండా భాద్యతతో పనిచేస్తారని, ఆ పోరాటంలో మీతో పాటు తాను కూడా వస్తానన్నారు. జగనన్నను స్ఫూర్తిగా తీసుకుని పోరాటం చేయాలని, అప్పుడే బలమైన నాయకునిగా ఎదుగుతామన్నారు. పోరాడితే పోయేది ఏమీ లేదు.. మహా అయితే ప్రజలకు మేలు జరుగుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అధికారం చేతిలో వున్నప్పుడు అందరూ మన దగ్గరకు వస్తారని, ప్రతి పక్షంలో మనకు దగ్గరగా వున్నవారి చేయిని ఎట్టి పరిస్థితుల్లో వదలనని మాట ఇచ్చారు. చంద్రగిరి నియోజక వర్గంలో పాజిటీవ్ పాలిటిక్స్ చేయడానికి మనం ప్రయత్నిస్తున్నప్పటికీ ప్రత్యర్థులు దానికి పూర్తి భిన్నంగా వెళుతున్నపుడు మనం కూడా అందుకు తగ్గట్టుగానే సిద్ధపడాలన్నారు. అనంతరం పాకాల మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులైన నంగా నరేష్ రెడ్డికి అభినందనలు తెలుపుతూ ఆయన సారథ్యంలో ప్రతి ఒక్కరు కలసి పనిచేయాలన్నారు. చివరగా మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి భోజనం చేసి కష్ట, సుఖాల్లో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాకాల మండలం నుంచి సుమారు వంద మందికి పైగా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్-2025

ప్రజాభూమి గండేపల్లి.




ఆదిత్య విశ్వవిద్యాలయం లో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ "ఛాంపియన్ షిప్ 2025 సీజన్-5"ఈ నెల17నుంచి19 వరకు మూడు రోజులు పోటీలు జరుగుతాయి అని, ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో -ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసినారు. మన రాష్ట్రం నుంచే కాకుండా తెలంగాణ,చెన్నై కర్ణాటక రాష్ట్రాల కు చెందిన అనేక కళాశాలలు ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటాయని, విజేతలకు 4 లక్షల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులకు వసతి,భోజన సదుపాయాలు సమకూర్చడం జరిగింది అనిఎటువంటి అసౌకర్యం జరగకుండా పూర్తి పారదర్శకంగా పోటీలు నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా. సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ యం.శ్రీనివాస రెడ్డి,వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ .రమాశ్రీ, రిజిస్టర్ డాక్టర్ జి.సురేష్, వివిధ విభాగాల డీన్ లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ,ఎస్ డి వి వి .యస్ .భీమేశ్వర రెడ్డి ,కోఆర్డినేటర్స్ .కే .నాగ సురేష్, అడ్డూరి సీతారామమూర్తి , యం .శంకర్ సాయి రామ్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేదిద్దాం..క్యాన్సర్ భారీ నుండి బయట పడదాం
### సర్పంచ్ పీతల నూకరాజు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం సిరిపురం పంచాయితీ పరిశుభ్రతను పాటించాలని ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని పంచాయితీలలో స్వచ్ఛ ఆంధ్ర .. స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు అన్నారు.ఈరోజు సిరిపురం లో అపరిశుభ్రంగా వున్న ప్రాంతాలలో స్థానిక సచివాలయం సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు,గ్రామ కార్యదర్శి సత్యనారాయణ ఆద్వర్యం లో స్వచ్ఛత ,ర్యాలీ,అవగాహన చేపట్టడం జరిగిందని అన్నారు.చీపుర్లతో వీధులను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్లాస్టిక్ ను నిషేధించాలని ,కాగితపు టీ గ్లాసులు,ప్లాస్టిక్ వాడకం ద్వారా క్యాన్సర్ వస్తుందని తెలిపారు.రాబోయే రోజుల్లో మండల కేంద్రం లో క్యాన్సర్ నివారణ సెంటర్లు వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదని శ్రీనివాస్ తెలిపారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి,ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు.దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని పంచాయితీ కార్యదర్శి నోటీసు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో కూటమి నాయకులు చిలకమర్తి ఆదినారాయణ, బచ్చుల నాగ శివ,కాకర జార్జి, వనుం శ్రీను, అగ్రికల్చల్ అసిస్టెంట్ మణికంఠ,హెల్త్ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్ వాడి కార్యకర్తలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో
### పరిశుభ్రతనుపాటించండి,ఆరోగ్యన్ని కాపాడుకుందాం

ప్రజాభూమి కోటనందూరు



పరిశుభ్రతపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలను కోటనందూరు మండల ప్రభుత్వ శాఖలు స్పందించాయి. పరిశుభ్రతను పాటించండి ఆరోగ్యన్ని కాపాడుకుందాం అంటూ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ టి సుభాష్ , వీఆర్వో సూర్యనారాయణ,పంచాయతి సెక్రటరీలు,డి.చిన్న జోగయ్య, రవి మిగతా రెవెన్యూ శాఖ సిబ్బంది, సచివాలయం స్టాఫ్ , మండల పరిషత్ సిబ్బందితో పాటు మిగతా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అధికారులు ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత మండలం గా ముందుకు తీసుకురావాలని కోరారు.అల్లిపూడి గ్రామం స్వచ్ఛభారత్ మిషన్లో మొదటి స్థానంలో ఉండాలని కోరారు.దీనికోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని చెప్పారు. కార్మిక సిబ్బందికి కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు ప్రతిరోజు గ్రామం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని చెప్పారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర

ప్రజా భూమి జగ్గంపేట




3 వ శనివారం ఐసీడీస్ ఆఫీస్ జగ్గంపేట నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సిడిపిఓ ఎం పూర్ణిమ అధ్యక్షతన జరిగింది . సుపోషిత గ్రామాల దిశగా ముందడుగు వేయాలని ,అందమైన, ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన, వాతావరణం కోసం భావితరాల భవిష్యత్ కొరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల భూమి,గాలి,నీరు,వాతావరణం కలుషితమవుతున్నాయని, అందరూ దైనందిన కార్యక్రమంలో ప్లాస్టిక్ నిత్యావసరం అయ్యిందని, నిరోధించుటకు మనం అందరం ముందడుగు వేయలి ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి సూర్య భాస్కరరావు వెలుగు ఏపిఎం బి ప్రశాంతి పాల్గొని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మహిళా పోలీసు అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ పాల్గొని జగ్గంపేట పురవీధులలో ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని ర్యాలీ నిర్వహించినారు

## వైద్యులపై చర్యలు తీసుకోవాలి
### -కలెక్టర్ ను కోరిన మృతురాలి బంధువులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మృతురాలి బంధువులు కలెక్టర్ టీఎస్ చేతన్ ను కోరారు. ఇటీవల ప్రీతీ (25) ప్రసవం కోసం హిందూపురం జిల్లా ప్రభుత్వ అసుపత్రికి వచ్చింది. పరీక్షలను నిర్వహించిన వైద్యులు సిజేరియన్ చేసి మగ బిడ్డను బయటకు తీశారు. అయితే అధిక రక్త స్రావం కావడంతో అనంతపురం రెఫర్ చేశారు. అక్కడ వైద్య సేవలు పొందుతూ ఆమె మృతి చెందిన విషయం విదితమే, ఈ విషయంపై మృతురాలి భర్త, బంధువులు శనివారం జిల్లా కలెక్ట ర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంలో సమగ్ర ధర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మృతి రాలి భర్త హరితో పాటు బంధువులు పాల్గొన్నారు.

## యర్రవరంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణ తో లేగదూడలకు ఏలిక పాముల నివారణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఆంధ్రప్రదేశ్ పశుగాణభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడలకు ఏలిక పాముల నివారణకు మందు పంపిణి కార్యక్రమం ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో శనివారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ డైరెక్టర్ చిక్కం బాలచంద్ర యోగేశ్వర్ మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ముఖ్య అతిధులుగా హాజరయ్యారుకృత్రిమ గర్భధారణ ద్వారా సంవత్సరం లోపు పుట్టిన సుమారు 50 పెయ్య దూడలకు ఈ మందును పంపిణీ చేశారు. పశువులకు కృత్రిమ గర్భధారణ చేసిన అనంతరం పుట్టిన పిల్లలను ప్రదర్శనను ఏర్పాటు చేసి ప్రజలకు రైతులకు వాటి పెరుగుదల తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఇక్కడికి వచ్చిన లేగ దూడలకు ఏలిక పాముల నివారణకు మందు, బృచెల్ల వాక్సినేషన్ ను పశువైద్య శాఖ అధికారులు చేతుల మీదగా వేశారు.ఈ ప్రదర్శనలో ప్రథమ,ద్వితీయ,తృతీయ విభాగాలను ఎంపిక చేసి బహుమతులు అయా రైతులకు అందజేశారు.ప్రదర్శనకు వచ్చిన అన్ని దూడలకు కాల్షియమ్ మరియు లివర్ టానిక్స్, మినరల్ బ్లాక్స్ అందజేసారు.ఈ సందర్భంగా ఎంపీపీ బుజ్జిఏడి బాలచంద్ర యోగేశ్వర్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు తమ పశువుల సంబంధించిన లేగదూడలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.సీజనల్ గా వచ్చే వ్యాధులను గుర్తించి వెంటనే సంబంధిత చికిత్స పశువులకు అందించాలని తెలిపారు.కృత్రిమ గర్భధారం ద్వారా మేలు రకపు పశువులు జన్మస్థాయిని రైతులు గ్రహించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలోఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, స్థానిక సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు, గ్రామ టీడీపి నాయకులు బసా ప్రసాద్,మైరాల కనకారావు, తోటవెంకటేశ్వరరావు ,ప్రత్తిపాడు సహాయ సంచాలకులు డాక్టర్ చిక్కం బాల చంద్ర యోగీశ్వర్, సహాయకులు యస్ వరలక్ష్మి,ఈ.సతీష్ కుమార్, పి ఎన్ యస్ మంజూష,టీ వి కళ్యాణి మరియు ఇతర మండల పశు సంవర్ధక శాఖ పారా సిబ్బంది,పశు వైద్య సహాయకులు పాల్గొన్నారు.

## సిరిపురం గ్రామంలో పడకేసిన పారిశుధ్యం ఎక్కడ చెత్త అక్కడే...

### పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి.....
### డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం..
### ప్రభుత్వాలు మారినప్పటికీ ఎక్కడ గొంగళి అక్కడే అన్న సంధాన సిరిపురం పారిశుధ్యం
### దోమల బెడద తో అల్లాడిపోతున్న ప్రజలు...

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో ప్రభుత్వాలు మారినప్పటికీ గ్రామ అభివృద్ధి శూన్యమని గ్రామ ప్రజలు వాపోతున్నారు. చెత్త నుండి సంపద ఉన్నప్పటికీ గ్రామంలో అధికారుల నిర్లక్ష్యమో లేక పారిశుధ్య కార్మికుల నిర్లక్ష్యమో తెలియదు కానీ రోజుల తరబడి ఇళ్లకే పరిమితమైన..చెత్త.. రోజులు గడుస్తున్న కొద్ది తీసుకెళ్లలేని పరిస్థితి నెలకొని ఉంది .పారిశుధ్య కార్మికులు రావడంలేదని ప్రశ్నించగా మాకు జీతాలు సరిగా ఇవ్వడం లేదని పారిశుధ్య కార్మికులు తెలిపారు.గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, మరియు దోమలు మందు కొట్టే మిషన్ ఉన్నప్పటికీ పంచాయతీ అధికారులు కానీ నాయకులు కానీ వాటిని దుర్వినియోగ పరుస్తూ ప్రజల ఆరోగ్యం పైనిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, అలాగే వేసవి తాపానికి తాగునీటికి సైతం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో పనిచేసే బోర్లు కన్నా పనిచేయని బోర్లు ఎక్కువగా ఉన్నాయని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మండల అధికారులు స్పందించి సిరిపురం గ్రామం అభి వృద్ధికి తోడ్పడుతారని గ్రామస్తులు కోరుతున్నారు. స్పందించన ఎడల ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.

## స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా

ప్రజా భూమి జగ్గంపేట





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ప్రతి నెల మూడవ శనివారం రోజున ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొనటానికి తణుకు రావలసిందిగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ఈరోజు పాల్గొన్నానని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి గతంలో మీరు చేసిన సేవలు, శిక్షణా తరగతులు, ప్రజలను చైతన్యపరిచే విధానం మరువలేనిదని మరలా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు విజన్ 2047 నిర్మాణానికి మీ అనుభవం అవసరమని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలలో పాల్గొని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నన్ను కోరడం చాలా ఆనందాన్నిచ్చిందని సూర్యచంద్ర తెలిపారు. గతంలోనూ మరియు ప్రస్తుత కాలంలో నేను చేస్తున్న సేవలను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నన్ను అభినందించి, అవార్డు ప్రధానం చేసి ప్రోత్సహించడం చాలా ఆనందాన్నిచ్చిందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం స్వచ్ఛాంధ్రప్రదేశ్ , స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి మంచి సమాజం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు

## గృహాలలో చెత్తను రోడ్లపై వేస్తే చర్యలు తప్పవు.... జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్...

ప్రజా భూమి జగ్గంపేట






జగ్గంపేట మండలంలోని ప్రజలంతా వారి యొక్క గృహాలలో వినియోగించిన చెత్తను రోడ్లపై వేయరాదని జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. శనివారం జగ్గంపేటలోని పలు వీధులలో గృహాల వద్ద, షాపుల వద్ద వినియోగించి చెత్తను రోడ్లపై వెయ్యడంతో ఆ యొక్క చెత్తను చెత్త వేసిన వారితోనే తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మీయొక్క గృహాలలో, షాపులలోను వినియోగించిన చెత్త చెత్తరాలను రోడ్లపై వేయకుండా వాటిని గ్రీన్ అంబాసిడర్ వచ్చేవరకు డస్ట్ బిన్లలో ఉంచాలన్నారు.. చెత్తను సేకరించే పంచాయతీ ట్రాక్టర్లు వచ్చినప్పుడు వాటిలో మాత్రమే మీ యొక్క డస్ట్ బిన్లలో నిలవ ఉంచిన చెత్తను వేయాలన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట తాసిల్దార్ జెవిఆర్ రమేష్, జగ్గంపేట ఈవోపీఆర్టి భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి శివా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..

## గీతా పారాయణం, ఆంజనేయ స్వామికి తమలా పాత్ర సింధూర పూజా నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల్ స్వామి ఆలయంలో మార్చి 10వ తేదీ నుండి స్వామివారి కళ్యాణం, నిర్వహించి 15వ తేదీ వరకు అనేక పూజలు నిర్వహించారు. చివరి రోజు 15వ తేదీ శనివారం ఉదయం 6:30 కు గ్రామంలోని మహిళలు సుందరాకాండ పారాయణం చేశారు. 8:30 నిమిషాల నుండి ఆంజనేయస్వామి వారికి మన్యు సూక్తి పారాయణ పూర్వక అభిషేక సహిత త మలా పత్ర, సింధూర పూజ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు నాగలక్ష్మి దంపతులు పీటలపై కూర్చుని నిర్వహించారు. నీరాజన మంత్రపుష్పాలు, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించి సాయంత్రం 7:30 కి ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీ పుష్పయాగ పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తుల రాఘవాచార్యులు

## పేద ప్రజల కడుపు నింపే కాశినాయన ఆశ్రమానికి ఇన్ని కష్టాలా

ప్రజాభూమి, పులివెందుల



రాయలసీమలో ఎన్నో చోట్ల నిత్యాన్నదానం చేస్తు ఎంతో మంది కడుపు నింపే కాశినాయన క్షేత్రానికే ఇన్ని కష్టాలా అని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి ని కలిసి కాశిరెడ్డి నాయన క్షేత్రం గురించి శుక్రవారం వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లోనే మూడు సార్లు అవధూత కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు పేరుతో నాశనం చేస్తున్నారన్నారు.

కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి స్పందించి కేంద్రంలో కేంద్ర మంత్రులతో మాట్లాడి న్యాయం చేయాలని కోరడం జరిగింది అన్నారు.

కాశినాయన రెడ్డి ఆశ్రమం ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖలు విలీనం చేస్తాను అని దేవాదాయ శాఖ మంత్రి అనడం చాలా దారుణం అన్నారు. అలాంటి జరగకుండా చూసుకోవలసిన బాధ్యత హిందూ ధర్మంపై ఉన్నది అన్నారు. ప్రతిరోజు కొన్ని లక్షల మందికి నిత్య అన్నదానం చేసి కాశినాయన రెడ్డి ఆశ్రమంను కాశినాయన రెడ్డి ఆశ్రమం ఒక రెడ్డి అనే పేరు ఉండటం ఆ ఆశ్రమాన్ని నిర్వీర్యం చేయా లని చూస్తున్నారు అన్నారు. ఇలా చేయడం చాలా దారుణమైన విషయం అంటే రెడ్డి అని ఉంటే ఎలాంటి వారిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు అన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదట్లో రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బంది పెట్టారు, వాళ్లకు పోస్టింగ్ లు ఇవ్వకుండా పక్కన పెట్టిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు.తరువాత రెడ్డి వ్యాపారస్తుల మీద ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు అన్నారు.ఇప్పుడు కాశినాయన రెడ్డి ఆశ్రమమును ఇలా చేయడం చాలా బాధాకరమైన విషయం వీటన్నిటిపై తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి చర్యలు జరగకుండా చూడాలని హెచ్చరిస్తున్నా ము అన్నారు. యువజన విభాగా అధ్యక్షులు మారుతీ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అర్జున్ రెడ్డి, పులివెందల మండల మాజీ మండల ప్రెసిడెంట్ విశ్వనాథరెడ్డి లు ఉన్నారు.

ప్రజాభూమి | రాజమహేంద్రవరం,

## వర్సిటీ కేంద్ర గ్రంథాలయాన్ని పరిశీలించిన వీసీ



ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయాన్ని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ పరిశీలించారు. లైబ్రరీ క్రింద భాగంలో కంప్యూటర్ ల్యాబ్, యోగా, డాన్స్ రూమ్ లను పరిశీలించి వాటి నిర్వహణ గురించి ఆరా తీశారు. కేంద్ర గ్రంథాలయం లో లైబ్రరీ విజిటర్స్ పుస్తకాన్ని సందర్శించి విద్యార్థులను లైబ్రరీకి తీసుకువచ్చే విధంగా సిబ్బంది పని చేయాలని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను లైబ్రరీలో పొందుపరచాలని, దానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. లైబ్రరీలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ, పరిశుభ్రంగా ఉంచాలని, ప్రశాంతంగా చదువుకొనే వాతావరణాన్ని నెలకొల్పాలని అన్నారు. యూనివర్సిటీ లైబ్రరీని మరింత అభివృద్ధి చేసి విద్యార్థులందరికీ ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించాలి

### జిల్లా ఇన్ చార్జ్ అధికారి పి రవి సుభాష్




ప్రజాభూమి అమలాపురం

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పునర్వి నియోగ వస్తువులను ప్రోత్సాహించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్ చార్జి అధికారి పి రవి సుభాష్ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్ర మంలో భాగంగా అమలాపురం రైతు బజారులోశనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.స్వచ్ఛ దివాస్ పై ప్రజలు అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి పారిశుద్ధ్యంపై బారీ ర్యాలి నిర్వహించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి మ్యున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు మ్యున్సిపల్ కమీషనర్ కె వి ఆర్ రాజు జిల్లా పౌరసరాల అధికారి ఉదయ భాస్కర్ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు అధికారులు పురజనులు పాల్గొన్నారు

## జనసేన అవిర్భావ దినోత్సవ సభకు వెళ్లి తిరుగు వస్తు గుండెపోటుకు గురై మృతి



ప్రజాభూమి అమలాపురం

అమలాపురం సమీపంలోని ఈదరపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు అడపా ప్రసాద్ అలి యాస్ చిన్న (42 ) పిఠాపురంలో శుక్రవారం జరిగిన జనసేన అవిర్భావ దినోత్సవం సభకు వెళ్లి తిరిగి వస్తుండగా గుండెపోటు కు గురై మృతిచెందాడు. ఎంతో ఉత్సహాంగా స్నేహితులు తో కలసి వెళ్లి మృతిచెందడం ఆ కుటుంబంలోను, గ్రామంలో విషాదఛాయలు నెలకున్నాయి.

## స్వచ్ఛతపై కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### కాజులూరు ఎంపీడీవో రాంబాబు.




ప్రజాభూమి,కాజులూరు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై తమ వంతు పాత్ర పోషించాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు సూచించారు. ఏ మేరకు శనివారం ఆధ్వర్యంలో కాజులురు పంచాయతీ పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాపులు హౌస్ హోల్డ్స్ కి తదితరులకు పరిశుభ్రత తోపాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మీద అవగాహన కల్పించారు.అలాగే స్థానిక పంచాయతీ స్వచ్ఛ కాజులురు స్వచ్ఛ దివాస్ గ్రామసభకి హాజరై గ్రామ పెద్దలకు,ప్రజలకు పరిశుభ్రత మీద అవగాహన కల్పించి దానికనుగుణంగా ఉద్యోగులకి దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అన్ని విభాగాల మండల అధికారులు , ఏపిఎం,ఎపిఓ, ఎన్ఆర్ఈజీఎస్,సచివాలయ ,హెల్త్ సిబ్బంది,అంగన్వాడి టీచర్స్, ఎస్ హెచ్ జి మెంబెర్స్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలపరిధిలో అన్ని గ్రామపంచాయతీలలో స్వర్ణాంధ్ర – స్వచాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అవగాహన కార్య క్రమాలు, ర్యాలీలు, చెత్త తొలగింపు కార్య క్రమాలు, చేపట్టి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించకుండా గ్రామ సభలలో తీర్మానాలు చేయించారు..

## నేతలతో అదికారులు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ




ప్రజాభూమి,రామచంద్రపురం.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన"స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీగాధం శెట్టి శ్రీదేవి,మున్సిపల్ కమిషనర్ నాయుడు , ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ప్రవీణ్,మున్సిపల్ కౌన్సిలర్లు , కూటమి నాయకులు తదితరులు పాల్గొని పర్యావరణానికి ప్లాస్టిక్ ఎంత ప్రమాదమో స్థానిక ప్రజలకు, వ్యాపారస్తులకు వివరించి చారు .ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈసంధర్భంగా ఇక్కడకు హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు . అలాగే ఏరియా హాస్పిటల్ ప్రాంగణం, మున్సిపల్ కార్యాలయం తదితరు చోట్ల శు భ్రపరిచారు.

## న్యాయవాదులు క్రీడల్లోనూ రాణించాలి

### ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

న్యాయవాదులు న్యాయవాద వృత్తి తో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు పిలుపునిచ్చారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ లో శనివారం న్యాయవాదులకు షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించారు. అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కాశీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన పోటీలకు ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి పెళ్లూరి రమేష్, సంయుక్త కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పిట్ట చంద్రశేఖర్, న్యాయవాదులు ధర్మ, సత్తిబాబు, కొత్తూరు ఆనంద్, దాసరి అమ్ములు, మాగాపు పద్మ, పట్నాల శ్రీనివాస్, ముప్పాళ్ళ విశాల్, గిరీష్, బత్తుల రాజు, సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి:స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో నన్నయ యూనివర్సిటీ వీ.సీ ప్రసన్నశ్రీ పిలుపు.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




పర్యావరణానికి విఘాతంగా మారిని ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉంటూ, పర్యావరణహితమైన వాటిని ఉపయోగించుకోవాలని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రామ్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, క్యాంపస్ ను శుభ్రపరచి ప్రోగ్రామ్ ను విజయవంతం చేశారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా పరిసరాలను పరిశుభ్ర పరిచారు. కేంద్రపరిపాలన భవనం, కేంద్ర గ్రంథాలయం ఎదురుగా, కన్వెన్షన్ సెంటర్, సైన్స్ కాలేజ్ పరిసరాల్లో విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను ఏరివేసి పరిశుభ్రపరిచారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు నిర్వహించిన ప్లాస్టిక్ వ్యతిరేక ర్యాలీలో వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్యాంపస్ లోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కు పాటుపడాలని అన్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్స్, ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని చెప్పారు. విద్యార్థులు క్యాంపస్ పరిసరాలతో పాటు హాస్టల్స్ ను, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. రేపటి సమాజానికి మంచి వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు.

## స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు పనిచేయాలి:జిల్లా ఇన్చార్జి పి రవి సుభాష్

ప్రజాభూమి అమలాపురం



స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించే దిశగా అధికారులంతా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఇంచార్జ్ అధికారి పి రవి సుభాష్ ఆదేశించారు. శనివారం అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ శాఖల పరిధిలో అమలవుతున్న ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల అమలు తీరుపై ఆయన సమీక్షించారు. మొదటిగా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి జిల్లా ప్రొఫైల్ గురుంచి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయనకు వివరించారు. అనంతరం జిల్లా అధికారులందరూ తమ శాఖలలో అమలవుతున్న ముఖ్యమైన కార్యక్రమాలను ఒక్కొక్కరిగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా తమ శాఖలకు సంబంధించిన లక్ష్యాలను సాధించేలా ముఖ్యమైన పర్ఫామెన్స్ ఇండికేటర్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి 21 శాతం వృద్ధిరేటును సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించిన నేపథ్యంలో సంబంధిత లక్ష్యాన్ని సాధించాలంటే తీసుకోవలసిన చర్యలైన సాగునీటిని ముందస్తుగా విడుదల చేయడం, నాణ్యమైన విత్తనాలు అందించడం, ప్రణాళికాబద్ధంగా ఎరువులను ఉపయోగించడం, మురుగు కాలవలను శుభ్రం చేయడం వంటి వాటి పై దృష్టి సారించాలన్నారు. అభా ఐడి రిజిస్ట్రేషన్ లపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి రిజిస్ట్రేషన్లను పెంచాలన్నారు. టీనేజ్, హై రిస్క్ ప్రెగ్నెన్సీల మీద వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల షాపులలో యాంటీబయోటిక్స్ అమ్మకుండా డ్రగ్ ఇన్స్పెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.చైల్డ్ మ్యారేజ్ లు జరగకుండా ఐసిడిఎస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. చైల్డ్ మ్యారేజ్లు నిర్వహించే తల్లిదండ్రులపై పోలీస్ కేసులో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం జిల్లాలో 29 జనరిక్ మెడికల్ షాపులను బీసీలకు కేటాయించిందని.. డ్రగ్ ఇన్స్పెక్టర్, ఎల్డిఎం, డిఎంహెచ్వో బీసీ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసే 29 జనరిక్ మందుల షాపులను బీసీలకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడంలో భాగంగా రాష్ట్రస్థాయిలో వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరమైనప్పుడు ఆయన దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిశాంతి పిడి డిఆర్డిఏ డాక్టర్ శివ శంకర ప్రసాద్, పిడి డ్వామా మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి కేవీపి ప్రసాద్, ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్ కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ రామకృష్ణారెడ్డి , కొత్తపేట, రామచంద్రపురం ఆర్డీవోలు శ్రీకర్, డి అఖిల,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగస్వాములు అవుదాం : డాక్టర్ చప్పిడి

### బీచ్ , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి చైత్ర వర్షిని .

ప్రజాభూమి, రామచంద్రపురం.



స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాకినాడ బీచ్ క్లీనింగ్ ప్రోగ్రాం చేయూత స్వచ్ఛంద సంస్థ మరియు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రైన్బో మరియు హోప్ ఫర్ చేంజ్ మరియు పలు స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ చైత్ర వర్షిని విచ్చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిసర పరిశుభ్రంగా ఉంచడానికి బాధ్యత వహించాలని అలాగే బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్కి విచ్చేసిన వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ మరియు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీచ్ ని పరిశు భ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ గాని మరి ఏ విధమైన వ్యర్థాలను బీచ్ లో డైరెక్టా పరవేయకుండా వీలైతే వారు కూడా సంచులు తెచ్చుకోవటం గాని లేకపోతే దగ్గరలో ఉన్న డస్ట్ బిన్లలో అవి వేయటం గాని చేయాలని ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రవి మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి ఈ బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ అనేది చేస్తున్నామని ప్రస్తుతం ఈ నెల రోజుల నుంచి కలెక్టర్ శ్రీ శాన్మోహన్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం ఈ ప్రోగ్రాం అన్ని స్వచ్ఛందసంస్థలు కలిసి నిర్వహిస్తున్నాయని ముఖ్యంగా బీచ్ ను ప్రతి ఒక్కరు అందంగా ఉంచడానికి సహకరించాలని కోరారు బీచ్ ని అతి సుందరంగా తీర్చిదిద్దటంలో కూటమి ప్రభుత్వం సహకరిస్తుంది ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ 106 గవర్నర్ వనం శ్రీనివాసరావు జోన్ చైర్మన్ మరియు హోపర్ చేంజ్ సంస్థ నిర్వాహకులు లక్ష్మీ నాగేంద్ర అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రెయిన్బో అధ్యక్షురాలు బాల త్రిపుర సుందరి దుర్గాప్రసాద్ మేము సైతం మీకోసం క్లబ్, చేయూత, గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్, వుయ్ ఆల్ ఫర్ యు ఫౌండేషన్, గివ్ ఏ లిటిల్ హోప్ ఫౌండేషన్, వుయ్ ఉమెన్ ఫర్ ఉమెన్ ఫౌండేషన్, వసంత ఫౌండేషన్ ప్రతినిధులు 106 గవర్నర్ రీజియన్ చైర్మన్

, దుర్గ సుభద్ర, లక్ష్మి నాగేంద్ర, సుందరి, స్వరూప్, గణేష్, నాగేంద్ర కళ్యాణ్, అన్వేష్, సత్య కుమారి, సబిత రెడ్డి, చంద్రిక, స్వాతి, విజయ, దుర్గ ప్రసాద్, దీపిక, కుమారి, మణి, శ్రీనివాస్ రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## జయకేతనం సభ విజయవంత పై మండల యువత అధ్యక్షులు కూనపురెడ్డి హర్షం.

### సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు.

ప్రజాభూమి,కాజులూరు.



పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ నందు శనివారం భారీ స్థాయిలో నిర్వహించిన జయకేతనం సభ విజయవంతంపై కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. అలాగే కాజులూరు మండలం నుండి భారీ స్థాయిలో సభకు తరలివెళ్లి, తిరిగి క్షేమంగా ఇళ్ళకు చేరి,ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ తమ అధినేత , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుతో రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భారీ స్థాయిలో జనసేన శ్రేణులతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులు, వీర మహిళలు, భారీ స్థాయిలో సభకు తరలివచ్చారని, సభా [illegible] పూర్తిస్థాయిలో జన [illegible] నిండిపోయినప్పటికీ , ఎంతో సహనంతో గత సమావేశాలకు భిన్నంగా ఏ విధమైన ఆర్భాటాలకు పోకుండా జనసేన శ్రేణులు ప్రారంభం నుండి సభ ముగిసే వరకు రెట్టింపు ఉత్సాహంతో ఉన్నారని అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో జయకేతనం సభకు నియమించిన కమిటీలో కాజులూరు మండలం తనకు అవకాశం కల్పించిన నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కి శివకృష్ణ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే తనకు చంద్రశేఖర్ అప్పగించిన అవకాశాన్ని తూచా తప్ప కుండా తనవంతు కృషి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అభిమానిగా,మండల యువత అధ్యక్షులుగా తాన చేసిన పనికి తనకు ఎంతో తృప్తినిచ్చిందని శివకృష్ణ ఈసందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా కాన్సిరాం జయంతి

ప్రజాభూమి అమలాపురం




బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీకాన్సీరామ్ 91వ జయంతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శనివారం ఘనంగా నిర్వహించారు, స్థానిక ఎర్ర వంతెన వద్ద గల బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసి 200మందికి మజ్జిగ పంపిణీ చేశారు, అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో పేద మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం పార్టీని స్థాపించి బహుజన రాజ్యాధికారం కోసం ఎంతో కృషిచేసి ఉత్తరప్రదేశ్లో బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి బహుజనులకు రాజ్యాధికారం ఏమిటో చూపించిన మహనీయుడు అని ప్రస్తు తించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి సీనియర్ నాయకులు జుత్తుకసత్యనారాయణ జిల్లా ఇంచార్జ్ కాశి భవాని, నియోజకవర్గ అధ్యక్షులు పిండెం శ్రీనివాస్, కార్యదర్శి జేడిఎస్ రాజు, బుడితి దయా మహేష్, వాకపల్లి హరీష్ పి డిబిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు చెట్టు బత్తుల తులసీరావ్, ప్రముఖ దళిత నాయకుడు [illegible] శ్రీనివాసరావు సాపే రమేష్,బి ఎ స్ ఐ నాయకులు, ఎస్ ఎస్ భూపతి, మట్ట వెంకట్రావు, పెనుమాల చిట్టిబాబు, ఆర్ టి సి యూనియన్ నాయకులు ఆర్ నారాయణరావు, బిసి నాయకుడు కండిపోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్రా ఆంధ్రా స్వర్ణంధ్ర లో ఎం పి డీ ఓ వెంగముని రెడ్డి



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం మండలం కేంద్ర మహిళా సమైక్య కార్యాలయం నుండి స్వచంద్ర స్వర్ణంద్ర లో భాగంగా ప్లాస్టిక్ వాడడం వలన వచ్చే అనార్ధాల గురించి మరియు ప్లాస్టిక్ నిర్మూలించటం, ప్లాస్టిక్ కవర్లు, సంచులు వాడడం వల్ల పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని , అందువల్ల ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలని ఎంపీడీవో వెంగమునిరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో వెంగమునిరెడ్డి మండల కేంద్రంలోని పలు దుకాణాలు, పలు ఇండ్లకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల కలిగే నష్టాలు , తడి చెత్త ,పొడి చెత్త ఆవశ్యకత, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో మల్లికార్జున, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఇన్చార్జి ఇవో పి ఆర్ డి సురేష్ బాబు, పంచాయతీరాజ్ ఏఈ సుధీర్ తో సహా వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడి,ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ , వెలుగు,మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొని ప్లాస్టిక్ నిర్మలన కొరకు ప్రతిఒక్కరు సహకరించాలని తెలిపారు...

## శ్రీరాములపేట పి హెచ్ సి నందు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణంలోని శ్రీరాములపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రామ్ శనివారం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ ను ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి విజిట్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ ప్రోగ్రామ్ చేస్తారని, ఈ ప్రోగ్రామ్ కు సంబంధించి ప్రతి నెల ఒక థీమ్ ఇస్తారని ఈ నెలకు సంబంధించి ప్లాస్టిక్ వాడకం నివారించాలని పిలుపునిచ్చారు. కావున సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ఒకవేళ వాడిన సరైన పద్ధతిలో డిస్పోజ్ చెయ్యాలని, ఫీల్డ్ లో కూడా ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వాటి వలన జరిగే నష్టాలను గురించి మా సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తామని వివరించారు. అలాగే ప్రతి ఆసుపత్రిలోని అన్ని విభాగలను పరిశుభ్రంగా వుంచాలని తెలిపి సిబ్బందికి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కావున సిబ్బంది మరియు ప్రజలందరూ మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ౨- స్వర్ణ ఆంధ్రగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యువ ఇంజనీర్స్ బలమైన సాంకేతిక నైపుణ్యాలు కలిగి వుండాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




యువ ఇంజనీర్స్ బలమైన సాంకేతిక నైపుణ్యాలు కలిగి వుండాలని సైబర్ సెక్యూరిటీ గ్రూప్ టీసిఎస్ బెంగళూరు వర్క్ ఫోర్స్ మేనేజర్ శ్రీనివాస రామానుజన్ తెలిపారు. మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇండస్ట్రీ ఎక్స్పెక్టషన్స్ ఫ్రొం యంగ్ ఇంజనీర్స్ అనే అంశం పైన ఆయనతో బి.టెక్ రెండవ సంవత్సరం వారికీ సెమినార్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ లో భాగంగా శ్రీనివాస రామానుజన్ మాట్లాడుతూ భారత దేశంలో యువ ఇంజనీర్స్ బలమైన సాంకేతిక నైపుణ్యాలు, సమర్ధవంతమైన కమ్యూనికేషన్స్, సమస్య పరిస్కార సామర్థ్యాలు కలిగి వుండి మరియు నేర్చుకోవడానికి, స్వీకరించడానికి ఇష్టపడతారని, అదే సమయంలో జట్టు కృషిని మరియు నాయకత్వ సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాలని నేటి పరిశ్రమ కోరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ వీరికుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకల్యాణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ. వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు సెమినార్ లోని ముఖ్య ఉద్దేశాన్ని గుర్తు పెట్టుకుని భవిష్యత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరారు.

## ప్లాస్టిక్ ను బహిష్కరిద్దాం సమాజాన్ని కాపాడుదాం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ప్లాస్టిక్ సంచుల్లో బహిష్కరించి వస్త్ర సంచులను వినియోగించేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీడీవో రమణారెడ్డి పేర్కొన్నారు. మూడో శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర భాగంగా మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రత్యేక ర్యాలీలు, గ్రామసభలు నిర్వహించారు. రంగసముద్రం పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవోతో పాటు జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఉప మండల అధ్యక్షులు సి భాష పాల్గొని మాట్లాడుతూ ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ సంచులతో అనేక అనర్ధాలు వస్తున్నాయన్నారు. అవి భూమిలో కలిసేందుకు వందల సంవత్సరాలు పట్టి అవకాశం ఉందన్నారు. వీటితో ప్రస్తుతం, రాబోయే తరాలకు భూమి నీరు గాలి కాలుష్యం ఆయి ఫీవర్ ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా ఇంటింటికి తిరిగి దీనిపై అవగాహన కల్పించాలని చెప్పారు. కో ఆప్షన్ సభ్యులు ఇషాక్, ఉపసర్పంచ్ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఎన్ని పంచాయతీలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమము నిర్వహించారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి- ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

ప్రజాభూమి, వేంపల్లె



పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శనివారం ట్రిపుల్ ఐటీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. దీంతో పాటు వీటిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారులు కోటేశ్వరి, రమేష్, తిరుపతిరెడ్డి, అపర్ణ, కోనప్ప, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

## పోలేరమ్మకు చీర సారె సమర్పించిన తులసి సుధాకర్ దంపతులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణంలోని కోట పోలేరమ్మ తిరుణాల సందర్భంగా ప్రతి సంవత్సరం ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు తులసి సుధాకర్ ధర్మపత్ని లక్ష్మీ సుప్రజ ఇంటి శనివారం మేళతాళాలతో ఆనవాయితీగా స్వామి మరియు అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రసాభాసగా మారిన సర్వసభ్య సమావేశం

ప్రజాభూమి ఒంటిమిట్ట:





మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం నాడు ప్రారంభం అవగానే ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ తులసి రెడ్డి పని తీరుపై గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, గతంలో మోటర్లు రిపేరు చేస్తే వాటికి బిల్లులు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తీరుపై మండిపడుతూ ఉద్యోగం చేస్తున్నారా లేక రాజకీయం చేస్తున్నారా అని ప్రశ్నించారు కొండమాచపల్లి సర్పంచ్ శివ నారాయణ ఏ ఈ పనితీరుపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు సర్వసభ్య సమావేశం రస భాసాగా మారడంతో పోలీసులు కలగజేసుకొని వాదనలు వీడి సామరస్యంగా చర్చించుకోవాలని అధికారులను ప్రజా ప్రతినిధులను సూచించారు. స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి, ఎంపీడీవో ప్రసాద్ మీరు మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభం అవడంతో ప్రధానంగా నీటి ఎద్దడిని నివారించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఒకే సమస్యపై వాదనలు చేయడం సమంజసం కాదని ఏదైనా పరిష్కారం దిశగా అధికారులు పనులు చేయాలని సూచించారు అనంతరం విద్యా, వైద్యం, అగ్రికల్చర్, ఉపాధి హామీ, పనుల పై చర్చించడం జరిగింది ఒంటిమిట్ట కోదండ రామాలయం స్టేట్ టెంపుల్ అయినందున ఏప్రిల్ 6 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాల్ ఉన్న నేపథ్యంలో పారిశుధ్యం లాంటి పనులపై పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మంటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష, నారాయణరెడ్డి, ఆప్షన్ నెంబర్ మహమ్మద్ రఫీ, సర్పంచ్ కత్తి సుజాత, సర్పంచ్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని కడప రోడ్డు సమీపంలో మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో వందల మంది రోగులు, రోగులతో పాటు వచ్చే సహాయకులకు మెడికల్ కాలేజ్ సమీపంలో బస్ షెల్టర్లు లేక చాలా ఇబ్బందులకు గురయ్యేవారు.ఇటీవల మెడికల్ కాలేజ్ ఆసుపత్రిని సందర్శించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దృష్టికి అక్కడి రోగులు , సిబ్బంది బస్సు షెల్టర్లు లేవని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డుకు రెండు వైపులా బస్సు షెల్టర్లను నిర్మించాలని శాసనమండలి సభ్యులు కోరారు.జిల్లా కలెక్టర్ రోడ్డుకు రెండు వైపులా బస్సు షెల్టర్ ల నిర్మాణం కొరకు 19 లక్షల రూపాయలు కేటాయించడంతో రోడ్డుకి ఇరువైపులా బస్సు షెల్టర్లను ఏర్పాటు చేశారు.ఈ బస్సు షెల్టర్ల ను శనివారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని, రోడ్డుకు రెండు వైపులా బస్ షెల్టర్లు నిర్మించడం జరిగిందని,ప్రతి ఒక్కరు వీటిని సద్వి నియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనం తరం బస్ షెల్టర్ల నిర్మాణం చేపట్టిన జేఎంజెక స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్లు ఎస్ నరసింహారెడ్డి, మల్లెల శ్రీనివాసులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మోపూరి దేవాలయం చైర్మన్ వెంకట రమణారెడ్డి , తొండూరు మాజీ మండల అధ్యక్షుడు రమణా రెడ్డి , కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి , బిజెపి నాయకుడు భాను ప్రకాష్ ,దిద్దె కుంట చలమా రెడ్డి ,గంగిరెడ్డి , తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి , ఎమిరెడ్డి కృష్ణారెడ్డి ,రాజా రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు , యేసు , పులివెందుల ఆర్ అండ్ బిఈఈ మాధవి , డి ఈ జగదీశ్వర్ రెడ్డి , ఆర్ అండ్ బి అధికారులు ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నివారిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం: మున్సిపల్ చైర్మన్, వరప్రసాద్,

### పారిశుద్ధ్యం సిబ్బందిది మాత్రమే చెత్త నిర్వహణ బాధ్యత కాదు ప్రజల్లోనూ చైతన్యం రావాలి. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్లాస్టిక్ నుండి నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడు దాం, స్వచ్ఛత శుభ్రత ప్రజల జీవన విధానం కావాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛత శుభ్రత కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కమిషనర్ రాముడు, సిబ్బంది చీపుర్లు చేతబట్టి రోడ్లను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూప్రతి ఇంటి నుంచీ చెత్త రహిత సమాజం ఆలోచన పుట్టాలి ఆయన అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించి చెత్తను వేరు చేయడం ద్వారా దాన్ని మళ్ళీ పునర్వియోగం కోసం ఉపయోగించడం ద్వారా చెత్త నుంచి సంపదను సృష్టించవచ్చన్నారు. ఇటీవల జరిగిన క్యాబినెట్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో 10 నెల మూడో శనివారం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు అన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుందన్నారు.స్థానిక సంస్థలు సైతం చెత్త వినియోగం మీద ప్రణాళికతో ముందుకు వెళ్లాలి అని తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర %- % స్వచ్ఛ దివస్' పక్కాగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నా రు. పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అమూల్యమైనవని వారిని గౌరవించడం ప్రజలందరి బాధ్యత అన్నా రు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను మారడం మానివేసి గుడ్డ సంచులు చేత పట్టాల న్నారు. ప్లాస్టిక్ కవర్లతో క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంది అన్నారు. 2037 సంవ త్సరం నాటికి ప్రతి ఇంట్లో ఒక క్యాన్సర్ పేషంటు ఉంటార ని అధ్యాయనం చెబుతుందన్నారు. అనంతరం కమిషనర్ రాముడు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ను నిషేధించండి భావితరాలకు బాసటగా నిలవాల న్నారు. ప్లాస్టిక్ రహిత పులివెందులుగా చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.వికసిత్ భారత్ లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగు తుందన్నారు.అలాగేస్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానంలో భాగం కావాలి అన్నారు. శుభ్రత అనేది ప్రజలఆలోచనకు ప్రతిరూపంకావాలిఅన్నారు.పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛతను కాపాడటం అనేది మన అందరి బాధ్యతఅని ఆయన అన్నారు. అంతకుముందుగా ర్యాలీ నిర్వహించి, పూలంగళ్ళ సర్కిల్లో ప్రతిజ్ఞ కార్యక్ర మాన్ని చేశారు. కార్యక్రమంలో హఫీజ్, శివారెడ్డి, రమణారెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి క్షేత్రంలో ఫారెస్ట్ అధికారులు కూల్చివేసిన గోశాల. అన్న సత్రాలను పరిశీలించిన బిజెపి నాయకులు


ప్రజాభూమి పోరుమామిళ్ల:



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చా నారోజు రమణాచారి మాట్లాడుతూ. అవధూత కాశినాయన జ్యోతి క్షేత్రంలో కట్టడాలను కూల్చివేసే పద్ధతి ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఎలాంటి చట్టాలు ఉన్నా. ఇది భక్తుల మనోభావాలకు సంబంధించిన సున్నిత విషయం కాబట్టి సంయవనం పాటించాలన్నారు కడప జిల్లా మాజీ అధ్యక్షులు ప్రస్తుత మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి. పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరిని తీసుకొని సెంట్రల్ ఫారెస్ట్ మినిస్టర్ దగ్గరికి వెళ్లి జ్యోతి క్షేత్రం గురించి మాట్లాడి రావడం జరిగింది కనుక ఎలాంటి కూల్చివేతలు ఇకమీదట ఉండవు దీనికి త్వరలోనే ఒక పరిష్కార మార్గం కూడా వస్తుంది శ్రీ అవధూత కాశినాయన జ్యోతి క్షేత్రం భక్తులకు కొంగు బంగారం అవుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, కో కన్వీనర్ పండరి, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నాగేంద్ర, పోరుమామిళ్ల మండల నాయకులు పి బ్రహ్మయ్య, డి మోహన్ రెడ్డి, బద్వేల్ బిజెపి నాయకులు గురుశేఖర్, సుధాకర్ రెడ్డి, సంజీవరెడ్డి, కుప్పాల నరసింహులు, ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్యకాశినాయన మండల బిజెపి నాయకులు మనోహర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం చేసిన ఎంపీటీసీ కల్వకూరి రమణ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల, లోని ఓ.ఎల్.ఎఫ్. ఆసుపత్రి నందు ఓ మహిళ ఆరోగ్య స్థితి సరిగా లేనందున ఓ ఎల్ ఎఫ్ హాస్పిటల్ నందు అడ్మిట్ చేశారు.శనివారం వైద్యాధికారులు సూచనల మేరకు ఆమె కి బీ పాసిటివ్ రక్తం అవసరంగా ఉందని తెలియ జేస్తున్న సందర్భంగా పేషంట్ బంధువులు దిక్కుతోషని పరిస్థితుల్లో ఉండగా ఒక మంచి మనసున్న యువ నాయకుడు వాట్సాప్ లో బి పాజిటివ్ రక్తం కావాలని మెసేజ్ చూసి వెంటనే ఓఎల్ఎఫ్ ఆస్పత్రికి వచ్చి బి పాజిటివ్ రక్తం కావలసిన పేషెంట్ ఎక్కడ ఉన్నారంటూ ఆ యువకుడే వచ్చి వైద్యులతో మాట్లాడి వెంటనే బి పాజిటివ్ రక్తం ఆపదలో ఉన్న ఆ మహిళకు రక్తం ఇచ్చిన వ్యక్తి స్థానిక కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు ఎంపీటీసీ కల్వకూరి రమణ చేసిన సహాయాన్ని పేషంట్ బంధువులు స్నేహితులు మండల ప్రజలందరూ కూడా రక్తదాతకు కృతజ్ఞతలు తెలిపారు ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన యువ నాయకుడు కల్వకూరి రమణకు అందరూ అభినందనలు వెల్లువెత్తాయి.

## ప్లాస్టిక్ వాడటం వలన జరుగు నష్టాలపై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి ముద్దనూరు



స్థానిక మేజర్ పంచాయతీలో ప్లాస్టిక్ వినియోగంలోజరుగు నష్టాలపై పంచాయతీ సెక్రెటరీ నరసింహులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ భారత్ లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆదేశానుసారం అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో సంబంధిత సర్పంచ్ బోనం సరళ ప్రభుత్వ అధికారులు ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కోడలు వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు అనిమేటర్లు డ్వాక్రాగ్రూపు సభ్యులు ఏటీఎం అపర్ణ, వివో పి ఆర్ డి వీరభద్రుడు, సీ.సీ.ఇబ్రహీం, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:




ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల 3 వ శనివారం చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం లో భాగంగా కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ళ ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో రేంజ్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సెక్షన్ అధికారులు రమణ, రమణయ్య బీట్ అధికారులు కరుణాకర్, భారతి, కృష్ణయ్య, వెంకటసుబ్బయ్య, మల్లికార్జునుడు డాగ్ స్క్వాడ్ హాసన్, చరణ్ మరియు ప్రొటెక్షన్ ఫోర్స్ పాల్గొన్నారు.

## వాసవి, విజన్ క్లబ్ వారి శాకారంతో విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్ లు పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వాసవి విజన్ క్లబ్, వారు, రాయవరం, కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల నందు ఐ తా . శ్రీ ని వా స ం ల ం న వా కా ర వ ం ం తో (వీ రి కుమారుడు అవినాష్ వివాహ సందర్భమున) ప్లాస్టిక్ ఎగ్జామ్ ప్యాడ్స్, పోలేపల్లి సాయి శ్రీనివాస్ సహకారముతో పెన్నులు విద్యార్థులకు అందిచడము జరిగినది,వాసవి విజన్ క్లబ్ గంగిశెట్టి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షలను. పట్టుదలతో చదివి మీ స్కూల్ కు వందకు 100% మార్కులు వచ్చే విధంగా కష్టపడి చదవాలని మీకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని మీరందరూ ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నారు కాబట్టి ఎంతో కొంత సహకారం అందించాలని ఉద్దేశంతో మీకు ప్యాడులు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు అనంతరం ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు మీ జీవితానికి మొదటి మెట్టు అని కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు టెన్ పర్సెంట్ మార్కులు తెచ్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారుఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి: మోటపోతుల కిషోర క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు: చినమనగొండ శివకుమార్, గ్రామ ప్రముఖులు దేవన్ల ఏడుకొండలు, ప్రిన్సిపాల్: సునీత అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిపాల్గొన్నారు.

## చెరువు కట్ట పరిశీలించిన భారతీయ జనతా పార్టీ నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ సారథ్యంలో మార్కాపురం చెరువును పరిశీలించి న అనంతరం భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిలర్ సభ్యులు శాసనాల సరోజిని మాట్లాడుతూ చెరువులో ఉన్న. చెట్లను తొలగించి పేరుకుపోయిన చెత్తను తొలగించాలని చేపల పెంపకాన్ని నిషేధించాలని చెరువు కింద ఉన్న స్థలాలను ఆక్రమించిన వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని చెరువు కట్టను విస్తరించి ట్యాంక్ బండ్ చేయాలని అధికారులకు సూచనలు చేశారు అనంతరం మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిన్నయ్య మాట్లాడుతూ చెరువుకు వచ్చే కాలువలు అన్నియు మట్టి తో పేరుకుపోయి ఉందని
చెరువు మొత్తం పొడికలు తీసి చెత్తాచెదారం వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చెరువు ఆయకట్టు క్రింద ఉన్న పొలాలను తిరిగి సాగులోనికి తేవాలని అప్పుడు మార్కాపురానికి నీటి కొరత ఉండదని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకు వెళ్ళామని ఆయన సానుకూలంగా స్పందించారన ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల లక్ష్మీదేవి పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు కన్వీనర్ సతీష్ కుమార్ పాల్గొని నీటిపారుదల శాఖ.డి ఈ బాలరాజుకు వినతి పత్రం అందజేశారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి స్వగృహం వద్ద పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు .చీదలక్ష్మీనారాయణకు 50,000దొడ్డేటి వల్లి రామమూర్తికి 1,50,214 గుట్టమల్లఆదినారాయణకు 30,000గౌడపేరు భాస్కర్ కు 20,000కేసరి లక్ష్మి కేసరి సాయికుమార్ రెడ్డి కి 1,36,345దుంప చెన్నమ్మకు 95,317ముంగమూరి చిన్న గంగయ్యకు 1,53,484 వెన్నపూస కోటేశ్వరరావుకు 1,21,656.భోగిరెడ్డి చిన్న రత్తమ్మకు 1,28,984కుంచాల అభిరామ్ కుంచాల అలేఖ్య కు 30,600చాబోలు లక్ష్మమ్మకు 70,000.మంగమూరి వరలక్ష్మి సునీల్ జాకల్ కు 1,89,847బొల్లినేని సుహాసిని కి 1,15,639బైసానిఉమావరలక్ష్మికి1,94,581ద్రోణాదుల కృష్ణయ్య కు 57,741సాగంరెడ్డి చిన్న రాములకు 7,00,000కాకర్ల వెంకట లక్ష్మమ్మకు 2,25,000 గొట్టిముక్కల నారాయణకు 2,50,000చెక్కులను అందించారు.

## చిత్ర లేఖనంలో బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్ర లేఖనంలో ప్రతిభ చూపినట్లు హెచ్ఎం శివ మునెమ్మ, డ్రాయింగ్ మాస్టర్ సురేష్ కుమార్ లు తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సింగల్ యూస్ ప్లాస్టిక్ పై చిత్ర లేఖనం పోటిలు నిర్వహించారు. చిత్ర లేఖనం పోటిల్లో విద్యార్థులు హజరైనారు. ప్లాస్టిక్, పరిశుభ్రతకు సంబంధించిన ఆయా అంశాలపై బోమ్మల రూపంలో విద్యార్థులు డ్రాయింగ్ వేయడం జరిగింది. దీంతో పలువురు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివ మునెమ్మ, డ్రాయింగ్ మాస్టర్ సురేష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ వివేకానంద రెడ్డి 6వ వర్ధంతి వేడుకలు

## వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వైయస్ సునీత

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల పట్టణంలోని డిగ్రీ కళాశాలకు వెళ్లే రహదారిలో ఉన్న వైయస్సార్ బరియల్ గ్రౌండ్లో శనివారం వైయస్ వివేకానంద రెడ్డి 6వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైఎస్ సునీత రెడ్డి, రాజశేఖర్ రెడ్డి బంధువులు పాల్గొని ఆయన ఆయన ఘాటు వద్ద పుష్పకచాల గురించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ వివేకానంద రెడ్డి లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వైయస్ వివేకానంద రెడ్డిహత్య జరిగి ఆరు సంవత్సరాలు అవుతుందని నిందితులందరూ బయట ఉన్నారని అందరూ తమ జీవితాలను ఆనందంగా గడుపు తున్నారని అన్నారు.వైయస్ వివేకానంద రెడ్డి హత్య జరిగితే ఇంతవరకు న్యాయం జరగలేదని మరి ఎవరికో న్యాయం జరుగుతుందని ఎలా అర్థం చేసుకోవాలన్నారు. న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం అయితే కచ్చితంగా చేస్తూనే ఉంటా అన్నారు.ఈ కేసులో నిందితుల కన్నా తామే ఎక్కువ శిక్ష అనుభవిస్తున్నామన్నారు.ఈ కేసు లో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్న నమ్మకం నాకు ఉందన్నారు.సిబిఐ వాళ్ళు మళ్లీ ఇన్వెస్టిగేషన్ మొదలు పెడతారని ఒక నమ్మకం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొంత సపోర్ట్ అయితే చేస్తామన్నారు అనే ఆమె తెలిపారు.ఈ కేసులో ఉన్న సాక్షులందరూ చనిపోతున్నారని, సాక్షులందరి హెల్త్ గురించి సెక్యూరిటీ అంతా చూసుకోవాలన్నా రు.సాక్షుల మీద చాలా ప్రెషర్ పెడుతున్నారని ఇలాంటివి జరగకూడదు ఆమె అన్నారు. సాక్షులు అనుమానంతో చనిపోతున్నారని ఇలాంటి వన్నీ ఆగాలన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని ఆ నమ్మకం నాకు ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# పులివెందుల మెడికల్ కళాశాలపై శాసనమండలి లో రామగోపాల్ రెడ్డి నోరు తెరవకపోవడం దారుణం

## మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల



శాసనమండలిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పులివెందుల మెడికల్ కళాశాలపై నోరు మెదపక పోవడం చాలా దారుణమని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూటీడీపీ నాయకులు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి శనివారం మెడికల్ కాలేజీ సమీపంలో ఒక చిన్న బస్ స్టాప్ ను చాలా ఆడంబరంగా ప్రారంభించి ఏదో మహా కార్యం చేసినట్లు గొప్పలు ప్రదర్శించడం చూస్తుంటే ప్రజలునవ్వుకుంటున్నారు అని ఆయన అన్నారు. ఒక వైపు దాదాపు 600 కోట్ల రూపాయల వ్యయం తో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కళాశాల లో జాతీయ వైద్య విద్యా మండలి అనుమతులు మంజూరు చేసిన ఎక్కడ వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి మంచి పేరు వస్తుందో అని మంజూరు అయ్యిన సీట్లను కూడా దుర్బుద్ధి తో ఈ కూటమి ప్రభుత్వం ఈ పులివెందుల ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం చేసింది అన్నారు. రాబోయే విద్యా సంవ త్సరానికి అయినా ఈ కళాశాల లో తరగతులు ప్రారంభం అయ్యేలా ప్రభుత్వమే తరగతులు నిర్వహించేల తగిన చర్యలు తీసుకోవాలని, కరువు ప్రాంత విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని కనీసం శాసనమండలి కూడా తన వాణి వినిపించకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ బస్సు షెల్టర్లు నిర్మించి చేతులు దులుపు కోవడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు .రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వం వైద్య కళాశాల లో తరగతులు ప్రారంభిం చేలా చర్యలు చేపట్టాలని లేకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో విద్యార్థులను యువత ను ప్రజలను కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ తీరును ఎండ కడతామన్నారు. పులివెందుల ప్రజల చిరకాల ఆకాంక్ష మెడికల్ కళాశాలనుఅన్నివిధాలుగాఅందుబాటులో తెచ్చు కునేలా కృషి చేస్తామని ఆయన తెలియచేసారు. నీకు చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి మెడికల్ కళాశాల సీట్లు యధావిధిగా వచ్చేటట్టు చూడాలని ఆయన అన్నారు.

# విజయవంతమైన ఆవిర్భావ దినోత్సవం- దిశా నిర్దేశం చేసిన అధినేత పవన్ కళ్యాణ్

## - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



గత రోజు 14 వ తేదీ పిఠాపురం లో జరిగిన తమ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ విజయవంతం అయ్యిందని, అందులో తమ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారని ఆ పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ అన్నారు. జరిగిన ఆవిర్భావ దినోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు హాజరైనట్లు చెప్పారు. తాము కూడా అన్నమయ్య, కడప జిల్లాల నుంచి వేలాది మంది తరలి వెళ్లామని చెప్పారు. తమ పులివెందుల నియోజకవర్గం నుంచి దాదాపు వెయ్యి మంది హాజరైనట్లు చెప్పారు. వేదిక పై పార్టీ అధినాయకులు ఎంతో సమయస్ఫూర్తితో, ఉద్వేగ భరితం గా మాట్లాడి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపారని చెప్పారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఆవిర్భావ సభలో తనతో పాటు పొలిశెట్టి సాయికుమార్, నాగ మల్లికార్జున, ఉమర్, మహేష్, మహబూబ్ బాషా, సంపత్, హరినాథ్, లక్ష్మీ నారాయణ, సురేంద్ర రెడ్డి, ప్రసాద్,తదితరులు ఉన్నారని చెప్పారు.

# నియోజకవర్గంలో ఏ పాఠశాల మూసి వేయకుండా చర్యలు చేపడతాం

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సృష్టికి తీసుకువెళ్లి సానుకూల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలో ఏ పాఠశాలమూసి వేయకుండా చర్యలు చేపడతామని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సానుకూల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో విద్యాశాఖ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల విలీన ప్రక్రియను వివాద రహితంగా చేపడతాం. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిధిలోకి తీసుకొని ముందుకు సాగుతామన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యా విధానం గందరగోళానికి గురైందని, గత ప్రభుత్వం తీసుకొ చ్చిన వివాదాస్పద జీవో నెంబర్ 117 రద్దయినా, పాఠశాలల విలీనంపై స్థానిక అభ్యంతరాలు ఉన్నా యని అధికారులతో ఆయన పేర్కొన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం వచ్చిందని సమీక్ష సమా వేశంలో ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతిపాదిం చిన కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలు, శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్,బేసిక్ ప్రైమరీ స్కూల్,మోడల్ ప్రైమరీ స్కూల్ మొదలగు వాటి పై అధికారులతో చర్చించారు.డ్రాప్ అవుట్స్ నివారణ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల కేటాయింపు, ప్రాథమిక పాఠశాలల అభి వృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తీసుకోవాల్సి న చర్యలపై అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి సంసుద్దీన్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణముఖి నదిలో ఇసుకను జెసిబి తో తోడేస్తున్నఅక్రమార్కులు..! - నిద్రపోతున్న టాస్క్ ఫోర్స్ బృందం..

ప్రజాభూమి,చంద్రగిరి:







నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి మండలంలో రామిరెడ్డిపల్లి పంచాయతీ లోఇసుకఅక్రమార్కులు మమ్మల్నిఅడిగేది ఎవడంటూ రెచ్చిపోతూతెల్లవారి జామున స్వర్ణముఖి నదిలోని ఇసుకనుజెసిబి లతోఇష్టం వచ్చినట్లు తూట్లు పొడుస్తూఇసుకను దోసుకెళ్తున్న వైనంవేసవి సమీపిస్తుండడంతో నీటిఎద్దడి తప్పదంటూఆవేదనచెందుతున్న రైతులు. మండలంలో ఇసుక మరియు గ్రావెల్ నుఅక్రమ రవాణా ను అరికట్టడం కోసం అధికారులు కమిటీ వేసినా ఫలితం శూన్యంగా తయారవుతున్నది. నామ మాత్రపు దాడులే తప్ప ఇసుక గ్రావెల్ అక్రమ రవాణాను అరికట్టడంలో మండలంలో నిద్రపోతున్న టాస్క్ ఫోర్స్ కమిటీ.ఇసుక మరియు గ్రావెల్ అక్రమ రవాణా అరికట్టాలంటే స్థానిక నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేస్తే ఇసుక మరియు గ్రావెల్ తో పాటు ప్రభుత్వ భూములను కూడా కాపాడుకోవచ్చని స్థానికులు కోరుతున్నారు. వీటిని కాపాడడం కోసం అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు అధికారులు ఎలాంటి వారిని నియమిస్తారో లేక గాలికివదిలేస్తారో వేచి చూడాల్సినదే..?

## శ్రీ అహోబిల బెస్త గంగపుత్ర నిత్య అన్నదాన సత్రం అధ్వర్యంలో ఘనంగా ముగిసిన అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి:ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ మండలం దిగువ అహోబిలం నందు శ్రీ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా 3 రోజులుగా అనగా మార్చి 13 వ తేదీ, 14 వ తేదీ , 15 వ తేదీన బెస్త, గంగపుత్ర కుల బాంధవుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం ద్విగిజయంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో అన్నదాన సత్రం గౌరవ అధ్యక్షులు శ్రీ గువ్వల గంగాధర్ గారు విచ్చేసి ఇప్పటి వరకు జరిగిన పనులకు సంతృప్తి తెలియజేస్తూ, కొన్ని సూచనలు ఇచ్చి ముమ్ముందు జరిగే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ లోని రెండు రాష్ట్రాలనుండి వివిధ జిల్లాల కమిటీ సభ్యులు, మరియు బెస్త గంగపుత్ర కులబాంధవులు పెద్దఎత్తున పాల్గొని సత్ర నిర్మాణ పనులను సదర్శించి తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సత్ర నిర్మాణ కమిటీ అధ్యక్షులు శ్రీ గోడుగు హరీష్ గంగపుత్ర గారు మాట్లాడుతూ ఇంతటి బృహత్కరమైన సత్ర నిర్మాణ పనులు కేవలం దాతల సహకారంతోనే నిర్మిచమైనది అని తెలుపుతూ, దాతలకు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెస్త, గంగపుత్ర కులబాంధవులదరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ , ముఖ్యంగా ఇంతటి మహత్తర కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేయటానికి సహకరించిన కమిటీ సభ్యులకు, కార్యకర్త ప్రత్యేక కృతజ్ఞాబి వందనములు తెలియజేశారు..

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677